ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్
మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
CELL : 9440352036
WWW.SWARNASAGARAM.COM
PRGI : APTEL/26/A1104
జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ
సంపుటి : 1, సంచిక : 166
పేజీలు : 8
గురువారం 27 ఆగస్టు 2026
వెల : 2-00

# గవర్నర్‌కు గుండె శస్త్రచికిత్స

## పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి



**స్వర్ణసాగరం గచ్చిబౌలి (హైదరాబాద్):**
రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా బుధవారం గుండె నొప్పితో హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో చేరారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు గుండెలో బ్లాక్స్ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే శస్త్రుచికిత్స చేసి స్టెంట్ వేశారు. ప్రస్తుతం గవర్నర్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఉదయం ఆసుపత్రిలో గవర్నర్‌ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. సీఎం వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారు.



## ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని మోదీ

- పుతిన్‌తో కీలక భేటీ
- భారత్, రష్యా సంబంధాలపై చర్చ
- నాలుగు రోజుల పాటు రెండు దేశాల్లో పర్యటించనున్న ప్రధాని మోదీ
- బిష్కెక్‌లో 26వ షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు

# 300 మందికిపైగా భారతీయుల గల్లంతు

- చాలా మంది మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారే..
- నేపాల్‌లో చిక్కుకున్న వందలాది మంది
- టిబెట్‌లో మరో 200 మంది
- జాడ తెలియని హైదరాబాద్ మహిళ!
- 23 మంది తెలంగాణవాసుల ఆచూకీ గల్లంతు: మంత్రి పొంగులేటి
- ఏపీకి చెందిన ఏడుగురు కూడా..
- ఎక్కడ చూసినా బురద.. కొండరాళ్లు
- నేపాల్‌లో 392కు చేరిన మృతులు
- 1500 మంది గల్లంతు
- 52 హెలికాప్టర్లతో సహాయక చర్యలు
- 466 మందిని కాపాడిన బలగాలు
- ఆస్పత్రులు, మార్చురీల్లో తమవారి కోసం వెతుక్కుంటున్న బాధితులు
- భారతీయులను రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టామన్న విదేశాంగ శాఖ
- ఈశా ఫౌండేషన్ బృందం ఆచూకీ తెలియకపోవడంపై జగ్గీ వాసుదేవ్ కన్నీళ్లు
- త్రిశూలి ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది భారతీయులు కూడా..



**స్వర్ణసాగరం, న్యూఢిల్లీ,**
నేపాల్ జల విలయంతో వందలాది మంది భారతీయులు చిక్కుకుపోయారు. వరదల్లో 300 మందికిపైగా గల్లంతయ్యారు. వరదల కారణంగా రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో.. ఎక్కడెక్కడ ఎంత మంది చిక్కుకున్నారు, వరదల్లో గల్లంతైనవారు ఎంత మంది అన్న వివరాలపై పూర్తి స్పష్టత రావడం లేదు. గురువారం సాయంత్రం వరకు అందిన గణాంకాల మేరకు 300 మందికిపైగా భారతీయులు గల్లంతయ్యారని, ఇంకా వందలాది మంది చిక్కుకుపోయారని విదేశాంగ శాఖ వెల్లడించింది. అందులో భారత్ నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లిన పర్యాటకులతోపాటు, అక్కడి త్రిశూలి జలవిద్యుత్ కేంద్రం పనిచేస్తున్న 73 మంది భారతీయ సిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది - మిగతా3లో



# మాకు ఏ భేషజాలు లేవు

## రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధానినీ కలుస్తాం
## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**స్వర్ణసాగరం, హైదరాబాద్**
హైుదరాబాద్--ువిజయవాడ రహదారిపై నిత్యం జరుుగుుతున్న ప్రమాదాలతో ఇప్పటికే వేల మంది ప్రాుణాలను కోల్పోయాురని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. రోడ్లు, భవనాల శాఖ పరిధిలోని రోడ్లు, జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కోదాడ వద్ద జరిుగిన బస్సు ప్రుమాదంతో పాటు ఇటీవల జరిగిన పలు ప్రమాుదాలపై మంత్రి ఆరా తీశారు. హైదరాబాద్--విజయవాడ రహుదారిలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్‌పై నిర్మిుస్తున్న ఫ్లైఓవర్లు, హైమాస్క్ లైట్స్ పనుల - మిగతా3లో

## మంగళగిరిలో
# రైతు బజార్



**స్వర్ణసాగరం, మంగళగిరి**
మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక ముందడుగు వేశారు. మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ సమీపంలో రూ.18.55 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక 'మోడరన్ రైతు బజార్' నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు.సుమారు 5.90 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించనున్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. స్థానిక ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ రిటైల్, హోల్ సేల్ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శ్రీకారం చుట్టారు.మొత్తం 71,925 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందులో రిటైల్ మార్కెట్ విభాగంలో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల కోసం 54 స్టాళ్లను కేటాయించారు. అలాగే, హోల్ సేల్ మార్కెట్ విభాగంలో 23 దుకాణాలు, 18 అన్‌లోడింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు కోల్డ్ స్టోరేజీ, కూరగాయలు ప్రక్షాళన కేంద్రాలు, క్యాంటీన్, వాహనాల పార్కింగ్ వంటి అత్యాధునిక సదుపాయాలను ఇక్కడ కల్పించనున్నారు. శంకుస్థాపన కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# వెలుగుల వెలిగొండ




- నెరవేరనున్న 30 ఏళ్ల కల.. కరువు నేలకు కృష్ణమ్మ
- ఈ నెల 31న ప్రాజెక్టు జాతికి అంకితం
- తీరనున్న మార్కాపురం జిల్లావాసుల కష్టాలు
- ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకూ లబ్ధి
- కరువు కాటకాలు, ఫ్లోరైడ్ సమస్యలకు చెక్
- అంచనా వ్యయం 10,200 కోట్లు
- సామర్థ్యం 53.85 టీఎంసీలు
- మొత్తం 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు
- 23 లక్షల మందికి తాగునీరు సరఫరా
- 1996లో నాటి సీఎం చంద్రబాబు భూమిపూజ
- ఇప్పుడు ప్రారంభించేదీ ఆయనే
- ప్రాజెక్టు పనులను అపహాస్యం చేసిన వైసీపీ
- జగన్ పాలనలో 140 కోట్ల బిల్లులు పెండింగ్
- పైగా జాతికి అంకితం అంటూ మోసం

**స్వర్ణసాగరం అమరావతి/మార్కాపురం:**
మూడు దశాబ్దాల కల నెరవేరబోతోంది. కరువు నేలపై కృష్ణమ్మ పరవళ్లు తొక్కే సమయం ఆసన్నమైంది. తమ జీవితాల్లో వెలుగులు నింపే వెలిగొండ ప్రాజెక్టు ఇప్పుడు ప్రారంభానికి సిద్ధం కావడంతో ప్రజల ఆనందానికి అవధుల్లేకుండా పోతోంది. ఇంతటి బృహత్తర ప్రాజెక్టు పూర్తి కావడానికి కారకుడు నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు కావడం విశేషం. 1996లో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన అప్పటి సీఎం చంద్రబాబు.. ఈ నెల 31న జాతికి అంకితం చేయనున్నారు. ప్రాజెక్టు తొలిదశ పనులు పూర్తి కావడంతో కృష్ణమ్మ నీళ్లు నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు తెచ్చే శుభ ఘడియల కోసం ప్రజానీకం ఎదురుచూస్తోంది. ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాల్లో తక్కువ వర్షపాతంతో నిత్యం కరువు కాటకాల సమస్యలకు పరిష్కారంచూపడంతో పాటు సురక్షిత తాగునీరు లేని ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల విముక్తి కోసం రూపకల్పన చేసిన ప్రాజెక్టు వెలిగొండ. శ్రీశైలం నుంచి కృష్ణా వరద నీటిని నల్లమల కొండల కింద నిర్మించిన రెండు సొరంగాల ద్వారా నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు తరలించి 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. - మిగతా3లో



## భారత అథ్లెట్ల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా

- 2036 ఒలింపిక్స్‌కు సిద్ధమవ్వాలి: మోదీ
- డ్రగ్స్ వ్యసనానికి వ్యతిరేకంగా పోరాడటంలో క్రీడల పాత్ర కీలకమని వ్యాఖ్య
- 2036 ఒలింపిక్స్ కోసం ఇప్పటి నుంచే అథ్లెట్లను సిద్ధం చేయాలని పిలుపు

# హీటెక్కిస్తున్న కాంగ్రెస్ రాజకీయం



- చివరి నిమిషంలో ట్విస్ట్ ఉంటుందా?
- కొండా సురేఖ ఎపిసోడ్‌లో హైటెన్షన్
- ఖర్గేతో భట్టి భేటీ.. ఎమ్మెల్యేలు, మంత్రుల అభిప్రాయాలపై ఆరా
- ఢిల్లీకి త్వరలో సీఎం, పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం?

# ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ కీలక ద్వైపాక్షిక, బహుపాక్షిక సమావేశాలకు సిద్ధమవుతున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లో మోదీ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగే 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను నేతలిద్దరూ సమగ్రంగా సమీక్షించనున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. కిర్గిజ్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు బిష్కెక్ నగరంలో ఎస్‌సీవో సదస్సుకు మోదీ హాజరవుతారు. చివరి రోజు ఆయన ప్లీనరీలో ప్రసంగిస్తారు. ఆరో 'వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవ వేడుకల్లోనూ ఇతర ఎస్‌సీవో దేశాల నేతలతో కలిసి మోదీ పాల్గొంటారు. కిర్గిజ్‌స్థాన్ పర్యటనకు ముందు 29, 30 తేదీల్లో మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటిస్తారు. పుతిన్?తో జరిగే భేటీలో భారత్?- రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య సహకారం, పరస్పర ప్రయోజనాలు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై నేతలు సమీక్ష నిర్వహించినున్నట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి సీబీ జార్జ్ తెలిపారు. అలాగే ఇతర దేశాల నేతలతోనూ మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఆయా నేతల సమయానుకూలత, అందుబాటును బట్టి సమావేశాల షెడ్యూల్ ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు.



**ముందుగా ఉజ్బెకిస్థాన్‌కు మోదీ**

కిర్గిజిస్థాన్ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఆగస్టు 29, 30 తేదీల్లో ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్‌కు వెళ్లనున్నారు. ఇది ఉజ్బెకిస్థాన్‌లో మోదీకి నాలుగో పర్యటన కాగా, ద్వైపాక్షిక పర్యటనగా రెండోసారి వెళ్లడం. తాష్కెంట్‌లో మిర్జియోయెవ్‌తో మోదీ ప్రతినిధి స్థాయి చర్చలు నిర్వహించనున్నారు. భారత్-ఉజ్బెకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశం. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలపై ఇరు నేతలు చర్చించనున్నారు.

**దాదాపు 100 కోట్ల డాలర్ల వాణిజ్యం, పెట్టుబడులు**

భారత్-ఉజ్బెకిస్థాన్ మధ్య ఆర్థిక సంబంధాలు క్రమంగా విస్తరిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విలువ కలిపి దాదాపు 100 కోట్ల డాలర్లకు చేరినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. కీలక ఖనిజాలు, ఔషధాలు, విద్య, సమాచార సాంకేతికత, ఆరోగ్య రంగాల్లో ఇరు దేశాలు సహకరిస్తున్నాయి. ఉజ్బెకిస్థాన్‌లో ప్రస్తుతం 16 వేలకు పైగా భారతీయ విద్యార్థులు చదువుతున్నారని అధికారులు తెలిపారు. అక్కడ నాలుగు భారతీయ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు కూడా ఉన్నాయి. ఔషధాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, వినోద పార్కులు, విద్య తదితర రంగాల్లో భారతీయ పెట్టుబడులు ఉన్నాయి.

**'వికసిత్ భారత్-2047'పై చర్చ**

మోదీ, మిర్జియోయెవ్ సమావేశంలో భారత్ ప్రతిపాదిస్తున్న 'వికసిత్ భారత్-2047', ఉజ్బెకిస్థాన్ అభివృద్ధి లక్ష్యం 'ఉజ్బెకిస్థాన్-2030' మధ్య సహకారానికి సంబంధించిన అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. వాణిజ్యం, పెట్టుబడులు, కీలక ఖనిజాలు, ఆరోగ్య రంగం, విద్య, అంతరిక్షం, సాంకేతికత, సంస్కృతి, వ్యాపార సంబంధాలు వంటి కొత్త రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచుకోవడంపై ఇరు దేశాలు దృష్టి సారించనున్నాయి. తాష్కెంట్‌లో శాస్త్రి మెమోరియల్, తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు మోదీ గౌరవార్థం ఏర్పాటు చేసే విందులోనూ ప్రధాని పాల్గొంటారు. ఎస్‌సీఓలో ప్రస్తుతం 10 సభ్య దేశాలు ఉన్నాయి. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కోవడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. కాలక్రమేణా వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీ, సాంకేతికత తదితర రంగాలకు కూడా సహకారం విస్తరించింది.

# చెరువును చెరబట్టినా.. చర్యలు శూన్యం

**స్వర్ణసాగరం వాకాడు:**





ప్రభుత్వ ఆస్తి ధ్వంసం కళ్లముందే జరిగినా చర్యలు మాత్రం కనిపించకపోవడం మండలంలో తీవ్ర చర్చకు దారితీసింది. కప్పవరపాడు రెవెన్యూ పరిధిలోని వయలేటి వాగు కట్ట, దానిపై నిర్మించిన కలుజులను ఓ భూస్వామి యంత్రాలతో తొలగించారంటూ స్వర్ణసాగరం దినపత్రిక గురువారం ప్రచురించిన కథనంతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. భూస్వామితో చర్చలు జరిపారు. అయితే కట్ట ధ్వంసమైన ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం అధికార యంత్రాంగం వైఖరిపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. ఒకే ఘటనపై ఇద్దరు మండలస్థాయి అధికారులు పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలు చేయడం మరింత వివాదానికి కారణమైంది. తహసీల్దార్ ఇక్బాల్ మాట్లాడుతూ కట్ట, కలుజులు భూస్వామి పట్టా భూమిలోనే నిర్మించబడ్డాయని పేర్కొన్నారు. మరోవైపు ఇరిగేషన్ డీఈ సురేష్ మాత్రం తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అనుమతి తీసుకోకుండా కట్టను ధ్వంసం చేశారని, పాత రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని చెప్పారు. ఒకే అంశంపై రెండు శాఖల అధికారులు భిన్నమైన వివరణలు ఇవ్వడం అసలు నిజం ఏమిటన్న సందేహాలను పెంచుతోంది. కట్ట నిజంగానే పట్టా భూమిలో నిర్మించి ఉంటే దాదాపు 40 ఏళ్లుగా ఎందుకు ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదన్న ప్రశ్న స్థానికుల్లో వినిపిస్తోంది. అంతేకాదు, 2015-16లో సుమారు రూ.25 లక్షలతో కట్ట, కలుజులకు మరమ్మతులు చేపట్టినప్పుడు కూడా అదే భూస్వామి ఎందుకు అభ్యంతరం చెప్పలేదనే ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదు. ప్రభుత్వ నిధులతో పనులు జరిగే సమయంలో మౌనం పాటించి, ఇప్పుడు ఏకపక్షంగా యంత్రాలతో ధ్వంసం చేయడం ఎలా సమర్థనీయమవుతుందన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం చట్టపరంగా తీవ్రమైన అంశమే అయినా, అధికారులు ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం, బాధ్యులపై చర్యలు ప్రకటించకపోవడం విమర్శలకు తావిస్తోంది. విచారణ పేరుతో కాలయాపన చేస్తూ బాధ్యులను తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పలుకుబడి ఉన్న వర్గాలకు చెందిన వ్యక్తుల విషయంలో అధికారులు మృదువైన వైఖరి అవలంబిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే పని ఓ సాధారణ రైతు లేదా దళిత, బహుజన వర్గాలకు చెందిన వ్యక్తి చేసి ఉంటే యంత్రాలు స్వాధీనం, కేసు నమోదు, అరెస్టు వంటి చర్యలు వెంటనే జరిగేవి కాదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. చట్టం అందరికీ ఒకటేనని చెప్పే అధికారులు అమలులో మాత్రం భిన్న ప్రమాణాలు పాటిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తి ధ్వంసమైన ఘటనలో బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ భిన్న ప్రకటనలు చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వయలేటి వాగు కట్ట ధ్వంసం ఘటనలో విచారణ ఎక్కడిదాకా చేరింది, బాధ్యులపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారన్న ప్రశ్నలకు సమాధానం కోసం గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.



# 400 మందితో భారత్‌కు జిన్‌పింగ్

**న్యూఢిల్లీ :** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ వచ్చే నెల 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 400 మంది అధికారుల భారీ ప్రతినిధి బృందంతో ఆయన రానున్నట్లు సమాచారం. 2020 నాటి సరిహద్దు వివాదాల తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా.. ఇది ఓ కీలక పరిణామంగా మారనుంది. అదే సమయంలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సరిహద్దు చర్చల నిమిత్తం బీజింగ్‌లో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.బ్రిక్స్ సదస్సు కోసం షీ జిన్‌పింగ్ వెంట దాదాపు 400 మంది సభ్యులతో కూడిన భారీ ప్రతినిధి బృందం భారత్‌కు రానున్నట్లు సమాచారం. 2019 నాటి పర్యటనతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. ప్రస్తుతం చైనా అధికారులు ఢిల్లీలో హోటళ్ల కేటాయింపులు, భద్రతా ప్రోటోకాల్‌లను ఆఖరి దశలో సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. సదస్సు కేవలం బ్రిక్స్ ఎజెండా కోసమే కాకుండా భారత్-చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ సంకేతంగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకవైపు షీ జిన్‌పింగ్ రాకపై సన్నాహాలు జరుగుతుండగానే.. మరోవైపు భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సోమవారం చైనా రాజధాని బీజింగ్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం వెళ్లిన డోభాల్.. మంగళవారం జరిగే రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధుల సమావేశంలో పాల్గొని సుదీర్ఘ సరిహద్దు వివాదాలపై చర్చించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చైనా విదేశాంగ మంత్రి, జాతీయ భద్రతా సలహాదారు వాంగ్ ఈ తో కూడా ఆయన ద్వైపాక్షిక సమావేశం కానున్నారుభారత్-చైనా మధ్య హిమాలయ ప్రాంతంలో 3,800 కిలో మీటర్ల మేర సరిహద్దు వివాదం కొనసాగుతోంది. 2020లో జరిగిన గల్వాన్ లోయ ఘర్షణల్లో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ఇరు దేశాల మధ్య శాంతి వాతావరణం పూర్తిగా దెబ్బతింది. ఆ తర్వాత నాలుగేళ్ల మిలిటరీ సైనిక చర్చల ఫలితంగా 2024 అక్టోబర్ నాటికి ఒప్పందం కుదిరింది. అయితే జూలై చివర్లో సరిహద్దు వద్ద మళ్లీ సైనికులు ఎదురెదురుపడటంతో.. సరిహద్దుల్లో పూర్తి శాంతి పునరుద్ధరణే దౌత్య సంబంధాలకు ప్రాతిపదిక అని భారత్ ఇటీవల స్పష్టం చేసింది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠినమైన వాణిజ్య విధానాల నేపథ్యంలో.. భారత్, చైనా రెండూ బ్రిక్స్ వేదికగా పరస్పర సహకారాన్ని పెంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. షీ జిన్‌పింగ్ చివరి పర్యటన నిర్ణయం ఇంకా పూర్తిగా ఖరారు కావాల్సి ఉన్నప్పటికీ.. బీజింగ్ మాత్రం భారత్ నిర్వహిస్తున్న ఈ సదస్సుకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.



## 'ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్యనే మరో 25 ఏళ్లు పాటు కొనసాగించాలి' -డీలిమిటేషన్‌పై మోదీకి ఖర్గే లేఖ



దేశ రాజకీయాల్లో కీలకమైన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వానికి కీలక ప్రతిపాదనలు చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రతిపాదనలను అన్ని రాజకీయ పార్టీలతో పంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ప్రస్తుత లోక్?సభలోని సభ్యుల సంఖ్యను 25 ఏళ్ల పాటు యథాతథంగా ఉంచాలని డిమాండ్ చేశారు. 'లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కాంగ్రెస్ వైఖరి స్పష్టంగా ఉంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాల సంఖ్యను మరో 25 ఏళ్లపాటు కొనసాగించాలి. అంతేకాకుండా రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యలోనూ మరో 25 ఏళ్లపాటు మార్పులు చేయకూడదు. దీంతో పాటు 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ అమలు చేయాలి. డీలిమిటేషన్‌తో పాటు మహిళా రిజర్వేషన్ అంశం కూడా దేశ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యమున్న అంశం. ప్రభుత్వం వద్ద ఉన్న డీలిమిటేషన్ ప్రతిపాదనలను అన్ని పార్టీలతో చర్చించాలి. వాటిని అధ్యయనం చేసేందుకు రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన సమయం ఇవ్వాలి' అని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. జులై 16న కూడా ఇదే అంశంపై ప్రధానికి లేఖ రాసినట్లు ఖర్గే గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని అప్పుడే కోరినట్లు తెలిపారు. అయితే ఇప్పుడు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి టీవీ ఇంటర్వ్యూలో ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించే అవకాశం ఉందని చెప్పడంతో మరోసారి ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. డీలిమిటేషన్ వంటి కీలకమైన అంశంపై కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా విస్తృతంగా చర్చించాలని ఖర్గే కోరారు. ఈ విషయంలో ఏకాభిప్రాయం కోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని అన్నారు. ఏప్రిల్ 16, 17 తేదీల్లో చేసినట్లుగా మరోసారి ఈ ప్రక్రియను బుల్డోజ్ చేయడానికి ప్రయత్నించవద్దని ప్రధాని మోదీని ఉద్దేశించి ఖర్గే వ్యాఖ్యానించారు.

**మహిళా రిజర్వేషన్‌పైనా కాంగ్రెస్ పట్టుబట్టు**

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్? కల్పించాలన్న అంశాన్ని కాంగ్రెస్? గతంలోనూ ప్రస్తావించింది. ఈ నెల ప్రారంభంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ డిమాండ్లను పునరుద్ఘాటించాయి. డీలిమిటేషన్?కు సంబంధించిన అంశాలతో ముడిపెట్టి మహిళ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలన్న ప్రధాని విజ్ఞప్తిని కాంగ్రెస్ గతంలో విమర్శించింది. మహిళ రిజర్వేషన్ పేరుతో ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తోందని ఆరోపించింది.

**ఏప్రిల్‌లో బిల్లుకు ఎదురుదెబ్బ**

2026 బడ్జెట్ సమావేశాల్లో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఎదురుదెబ్బ తగిలింది. ఏప్రిల్ 17న జరిగిన ఓటింగ్‌లో మొత్తం 528 మంది ఎంపీలు పాల్గొన్నారు. వారిలో 298 మంది బిల్లుకు అనుకూలంగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలోని ఓట్లలో మూడింట రెండు వంతుల మద్దతు అవసరం. అంటే 352 ఓట్లు రావాల్సి ఉండగా, అనుకూలంగా 298 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక పార్లమెంట్ వర్షాకాల? సమావేశాలు నిరవధిక వాయిదా రెండు వారాలపైగా అవుతున్న ఇంతవరకు ప్రోరోగ్?పై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మహిళ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి ప్రతిపాదన తీసుకొస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.

## 'ఆపరేషన్ సిందూర్‌లో చైనా పాత్రపై గందరగోళం' - మాజీ జనూ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రశ్నలు

ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా- పాకిస్థాన్ మధ్య సైనిక సహకారంపై మాజీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రశ్నలు వర్షం కురిపించింది. గతంలో డిప్యూటీ చీఫ్? ఆఫ్? ఆర్మీ స్టాఫ్? లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలకు, తాజాగా అనిల్ చౌహాన్ చెప్పిన అంశాలకు పొంతన లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గతేడాది రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలు, తాజాగా అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను జైరాం రమేశ్ ఎక్స్?లో షేర్ చేశారు. చైనా- పాక్ సైనిక సహకారంపై భిన్నమైన వాదనలు ఎందుకు వినిపిస్తున్నాయని ప్రశ్నించారు. 2025 జులై 4న లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా-పాకిస్థాన్ మధ్య ఉన్న సహకారం గురించి తీవ్రంగా ప్రస్తావించారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. అయితే 2026 ఆగస్టు 25న మాజీ సీడీఎస్ అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలు అందుకు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ఏం జరుగుతోంది కథనాన్ని మార్చేందుకు ఏదైనా లోతైనా ప్రణాళిక ఉందా దేశ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చైనాతో సంబంధాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కూడా ఆయన విమర్శలు చేశారు. చైనా విషయంలో మోదీ ప్రభుత్వం రాజీ ధోరణిని అనుసరిస్తోందా? అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు.

**'చైనా పాక్‌కు అన్ని విధాలా సహకరించింది'**

2025లో లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలను జైరాం రమేశ్ ప్రస్తావించారు. మే 7 నుంచి 10 వరకు భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన ఘర్షణను చైనా ఆయుధ వ్యవస్థలను పరీక్షించుకునే 'లైవ్ ల్యాబ్'గా ఉపయోగించుకుందని ఆయన అప్పట్లో వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలా మద్దతు అందించిందని, తుర్కియే కూడా ఆయుధ సామగ్రిని సరఫరా చేసిందని ఆయన పేర్కొన్నారు. పాక్ ముందుండి పోరాడుతున్నప్పటికీ, చైనా, తుర్కియే మద్దతుతో భారత్ ఒకేసారి కనీసం ముగ్గురు ప్రత్యర్థులను ఎదుర్కొందని తెలిపారు. పాకిస్థాన్ సైన్యానికి చైనా ఉపగ్రహాల ద్వారా భారత సైనిక మోహరింపులపై సమాచారం అందిందని కూడా రాహుల్ సింగ్ అప్పట్లో పేర్కొన్నట్లు గుర్తు చేశారు.

అయితే తాజాగా అనిల్ చౌహాన్ దీనిపై భిన్నమైన వివరణ ఇచ్చారు. పాకిస్థాన్ వద్ద ఉన్న సైనిక ప్లాట్?ఫామ్?ల్లో దాదాపు 70 నుంచి 80 శాతం చైనా తయారీకి చెందినవేనని తెలిపారు. విదేశీ ఆయుధ వ్యవస్థలను ఒక దేశం కొనుగోలు చేసినప్పుడు వాటి నిర్వహణ, మరమ్మతులు, సాంకేతిక సేవల కోసం ఆయా తయారీ సంస్థల ప్రతినిధులు అక్కడ ఉండటం సాధారణమేనని వివరించారు. యుద్ధ సమయంలో ఆయుధ వ్యవస్థలు పనిచేసేలా చూసే బాధ్యత ఆయా సంస్థలపై ఉంటుందని చెప్పారు. పాకిస్థాన్‌లో చైనా ఆయుధ తయారీ సంస్థల ప్రతినిధులు ఉండటం విషయాన్ని చైనా కూడా అంగీకరించిందని, ఇందులో కొత్త విషయం ఏమీ లేదని చౌహాన్ అన్నారు. ఇదే విధంగా భారత్‌లోనూ రష్యా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌కు చెందిన ఆయుధ సంస్థల ప్రతినిధులు తమ పరికరాల నిర్వహణ కోసం ఉండే అవకాశం ఉందని వివరించారు.

# వెలుగుల వెలిగొండ

-మొదటిపేజీ తరువాయి

అంతేకాకుండా నల్లమల సాగర్ రిజర్వాయర్‌ను నీటితో నింపడం వల్ల సమీప ప్రాంతాల్లో ప్రస్తుతం 30 నుంచి 60 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు పెరిగి 6 మీటర్లలోనే అందుబాటులోకి రానున్నాయి.

**శంకుస్థాపన చేసింది చంద్రబాబే**

1985లోనే వెలిగొండ ప్రాజెక్టు ఆలోచన మొదలైనప్పటికీ 1994లో దీనికి సంబంధించిన డీపీఆర్ పూర్తయ్యింది. 1996 మార్చి 5న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. నల్లమల కొండల శ్రేణిగా పిలిచే వెలిగొండల శ్రేణిలో గ్యాప్‌లను పూడ్చటం ద్వారా రిజర్వాయర్ పూర్తి చేయాలనేది ప్రణాళిక. 1998లోనే సుంకేసుల, గొట్టిపడియ డ్యామ్‌లకు రూ.138 కోట్ల పరిపాలన అనుమతులు వచ్చాయి. అనంతరం కాకర్ల డ్యాంకు కూడా ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఆనకట్టల నిర్మాణం పూర్తయి 53.85 టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ రూపుదిద్దుకుంది. దోర్నాల మండలం కొత్తూరు వద్ద సొరంగాలు ఉన్న ప్రాంతం నుంచి దాదాపు 22 కి.మీ దూరంలో ఉన్న నల్లమల సాగర్‌కు ఫీడర్ కాలువ ద్వారా నీటిని తరలిస్తారు. ఈ రిజర్వాయర్ నుంచి ప్రధాన కాలువల ద్వారా నిర్దేశిత ప్రాంతాలకు నీటిని అందిస్తారు.

**పనుల్లో జాప్యంతో పెరిగిన అంచనా వ్యయం**

2004లో టన్నెల్-1, 2009లో టన్నెల్-2 పనులు ప్రారంభమైనప్పటికీ తవ్వకాల సమయంలో ఏర్పడిన అవాంతరాల కారణంగా జాప్యం జరిగింది. టన్నెల్-2లో టన్నెల్ బోరింగ్ యంత్రం ఇరుక్కుపోవడం వల్ల పనులు నిలిచిపోయాయి. 2014కు ముందు సరైన ప్రణాళిక లేకుండా చేసిన పనుల వల్ల కాలవ్యవధితో పాటు ప్రాజెక్టు అంచనా వ్యయం కూడా పెరిగిపోయింది. 1996లో రూ.980 కోట్లతో ప్రారంభమైన అంచనా వ్యయం ఇప్పుడు రూ.10,200 కోట్లకు చేరింది. టన్నెల్ నిర్మాణాలు పూర్తికాకుండానే కాలువల తవ్వకం పనులు చేయడం, నిర్వాసితుల సమస్య వదిలేయడం వంటి చర్యలతో 2014కు ముందు కేవలం మట్టి తవ్వకం పనులపైనే శ్రద్ధ చూపారు. ప్రధాన కాలువ తవ్వకం కూడా పూర్తి చేయకపోగా, బ్రాంచ్ కాలువ, మేజర్, మైనర్ కాలువల నిర్మాణం చేపట్టలేదు. ఫీడర్ కాలువ పూర్తి చేసినట్టు మట్టి పనులతో చేతులు దులుపుకోవడంతో వర్షం కురిసినప్పుడు వచ్చిన వరద నీటికే ఫీడర్ కాలువకు నాలుగైదు చోట్ల గండ్లు పడ్డాయి

**చంద్రబాబు హయాంలోనే పనుల్లో వేగం**

2014 జూన్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచారు. ఐదేళ్ల కాలంలో రూ.1,388.81 కోట్ల పనులు పూర్తి చేశారు. 18.8 కి.మీ పొడవున్న టన్నెల్-1లో అప్పటికి బ్యాలెన్స్ ఉన్న 7.2 కి.మీల తవ్వకంలో 2019 నాటికి 4.3 కి.మీ పూర్తి చేశారు. టన్నెల్-2లో 10 కి.మీ తవ్వాల్సి ఉంటే అందులో 2019 నాటికి 2.3 కి.మీ పూర్తి చేశారు. 2024లో మళ్లీ సీఎంగా పగ్గాలు చేపట్టాక కేవలం రెండేళ్ల రెండు నెలల్లో రూ.2,402 కోట్ల పనులు పూర్తి చేశారు. ఫీడర్ కాలువ పటిష్ఠతకు రూ.456 కోట్లు ఖర్చు చేసి కాంక్రీట్ రిటైనింగ్‌వాల్, లైనింగ్ పనులు పూర్తి చేశారు. టన్నెల్-2లో బెంచింగ్ లైనింగ్ పనులు వేగంగా చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 2,770 మీటర్ల బెంచింగ్ పనులు చేస్తే, కూటమి హయాంలో 4,924 మీటర్ల పనులు పూర్తి చేశారు., వైసీపీ సర్కారు ఐదేళ్లలో 702 మీటర్ల లైనింగ్ మాత్రమే చేయగా, కూటమి వచ్చాక 6,988 మీటర్ల లైనింగ్ పూర్తి చేసింది. టీబీఎం తొలగింపునకు కోర్టు అనుమతులతో వెంటనే పనులు ప్రారంభించి దాని విడిభాగాలు బయటకు తెచ్చారు. మొత్తం 1,901 టన్నులకు గాను ఇప్పటికి 1,650 టన్నుల భాగాలు బయటకు తీశారు. కొల్లంవాగు వద్ద హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేయడంతో పాటు అక్కడ కుప్పగా పోసిన మక్,



టన్నెల్‌లలో ఉన్న దాదాపు 1.20లక్షల క్యూ.మీ మక్ (మట్టి వ్యర్థాలు) తొలగింపు పూర్తి చేశారు.

**నిర్వాసితుల సమస్యకు పరిష్కారం**

వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న 7,321 నిర్వాసిత కుటుంబాలకు పరిహారం చెల్లింపును కూటమి ప్రభుత్వం చేపట్టింది. నీటి విడుదలకు ముందే చెల్లిస్తామని చెప్పినట్టుగానే జూన్ 29న రూ.306 కోట్లు, రెండో విడత ఈనెల 19న రూ.200 కోట్లు, మూడో విడత 22న రూ.250 కోట్లు చెల్లించింది. మిగిలిన రూ.132 కోట్ల పరిహారాన్ని నిర్వాసితులకు సంబంధించిన సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇక త్వరలో నీటి విడుదల చేయనున్న నేపథ్యంలో 11 గ్రామాల నిర్వాసితులు ఊళ్లు ఖాళీ చేసి బయటకు వస్తున్నారు. వారికి కేటాయించిన కాలనీల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వం ప్లాట్ల కేటాయింపును పూర్తి చేస్తోంది. మొత్తంమీద 2014 నుంచి 2019వరకు రూ.1,388.81 కోట్లు, 2024 నుంచి ఇప్పటివరకు రూ.2, 402. 35 కోట్లు ఖర్చు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుంది. మధ్యలో వైసీపీ సర్కారు పూర్తి కాని ప్రాజెక్టును జాతికి అంకితం చేయగా.. అన్ని పనులూ చేసి ఈ నెల 31న మొదటి సొరంగం ద్వారా 10.7 టీఎంసీల నీటిని విడుదల చేసి నల్లమలసాగర్ రిజర్వాయర్‌కు చేరుస్తున్నారు.

**జగన్ సర్కారు నిర్వాకం**

2019-24 మధ్య జగన్ సర్కారు ప్రాజెక్టు పనులను పూర్తిగా అపహాస్యం చేసింది. ఐదేళ్లలో కేవలం రూ.981.66 కోట్ల పనులను చేసి అందులో కూడా రూ.140 కోట్ల బిల్లులను చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచింది. టన్నెల్-2లో ఇరుక్కుపోయిన టీబీఎం తొలగింపు గురించి కనీస ఆలోచన చేయలేదు. హెడ్ రెగ్యులేటర్ పనులు కూడా పూర్తి చేయలేదు. నిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ విషయం పట్టించుకోకుండా పునరావాస కాలనీలను కూడా వదిలేయడంతో చిల్లచెట్ల మధ్య కాలనీలన్నీ ఉండిపోయాయి. ఇవన్నీ చేయకుండానే నాటి సీఎం జగన్ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేశారు.

**ప్రాజెక్టు పరిధి**

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నాలుగు జిల్లాల్లోని 30 మండలాల పరిధిలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మార్కాపురం జిల్లాలో 20 మండలాలు, ప్రకాశంలో 3, నెల్లూరులో 5, కడప జిల్లాలో 2 మండలాలకు నీరందుతుంది. ఫ్లోరైడ్ ప్రాంతాల్లోని 23 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుంది. నాలుగు జిల్లాల్లో 9 నియోజకవర్గాలకు ప్రయోజనం చేకూరుతుంది. వాటిలో ఎర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, కొండపి, దర్శి, ఉదయగిరి, ఆత్మకూరు, బద్వేలు నియోజకవర్గాలు ఉన్నాయి. భూగర్భ జలాల మట్టాలు పెరుగు తాయి. 840 అడుగుల శ్రీశైలం ఫోర్‌షోర్ నుంచి కృష్ణా వరద జలాలు అందుబాటులోకి వస్తాయి.

**కొనసాగుతున్న వెలిగొండ సంబరాలు**

వెలిగొండ ప్రారంభానికి సిద్ధమవడంతో మార్కాపురం జిల్లా అంతటా సంబరాలు సాగుతున్నాయి. వరాల వెలిగొండ వారోత్సవాల పేరుతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అందులో భాగంగా ఎర్రగొండపాలెంలో గురువారం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో ట్రాక్టర్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కాపురంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నకేశవస్వామి ఆలయ మాడవీధుల్లో భారీఎత్తున మహిళలతో కోలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు.

**మారనున్న 'మార్కాపురం' భవిష్యత్తు**

బిందెడు నీళ్ల కోసం ఎదురు చూపులు.. ఫ్లోరైడ్ సమస్యలతో అనారోగ్యం బారినపడటం.. పంట పండుతుందనే ఆశతో విత్తనం వేయడం.. పంట పండకపోతే వలసపోవడం.. ఇవన్నీ మార్కాపురం జిల్లా ప్రజల కష్టాలు. వర్షం పడితే పంట.. పండకపోతే అప్పు. బోరు పనిచేస్తే సాగు.. అడుగంటితే వలస. ఇలా తరతరాలుగా కరువుతో పోరాడిన ప్రజల కష్టాలు తీర్చేందుకు వెలిగొండ ప్రాజెక్టు భరోసా ఇవ్వనుంది. ఒకప్పుడు రాయలసీమ కంటే తీవ్ర కరువు కాటకాలకు చిరునామాగా నిలిచిన మార్కాపురం ప్రాంతానికి ఇప్పుడు వెలిగొండ జలాలు కొత్త ఆశలు తీసుకొస్తున్నాయి. ఇప్పటివరకు వర్షం కోసం ఆకాశం వైపు చూసిన రైతన్నలు.. ఇక నీటి కోసం కాలువల వైపు చూడనున్నారు. బోరుబావి పని చేస్తుందో లేదోనని ఆందోళన చెందిన రైతులు.. ఇక ఏ పంట వేయాలా అని ఆలోచించనున్నారు. ఇక ఈ నేల నుంచి వలసలు ఆగనున్నాయి.

**కీలక ఘట్టాలు**

1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలిగొండ ప్రాజెక్టు ప్రతిపాదనను ఉమ్మడి ప్రకాశం జిల్లాల నేతలు తీసుకువెళ్లారు.

1994లో ఈ ప్రాజెక్టు సమగ్ర నివేదిక సిద్ధమైంది.

1996 మార్చి 5వ తేదీన ముఖ్యమంత్రిగా చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టుకు భూమి పూజ చేశారు.

1998లో ఇంజనీర్-సలహాదారు రామకృష్ణయ్య ప్రాజెక్టు ప్రాథమిక నివేదిక తయారు చేశారు.

1998లో సుంకేసుల, గొట్టిపడియ ఆనకట్టలకు రూ.138 కోట్లతో పాలనా అనుమతులు.

# 300 మందికిపైగా
# భారతీయుల గల్లంతు

-మొదటిపేజీ తరువాయి

ఇటు నేపాల్‌లో, అటు టిబెట్‌లో చిక్కుకుపోయిన భారతీయులను రక్షించేందుకు నేపాల్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో 200 మందికిపైగా భారతీయులు చిక్కుకుపోయారని.. వారు తిరిగి రావాల్సిన మార్గం వరదల్లో దెబ్బతినడంతో వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వరద సహాయక చర్యల కోసం నేపాల్‌కు అన్నిరకాల సహాయం అందిస్తున్నామని, ఇప్పటికే రెండు విమానాల్లో సహాయక సామగ్రిని పంపామని వెల్లడించారు.

**మానస సరోవర్ యాత్రికులే ఎక్కువ**

నేపాల్ జల విలయం నేపథ్యంలో.. ఎంత మంది ఆ దేశ పర్యటనకు వెళ్లారు, ఎక్కడెక్కడ ఉన్నారు, వరదల సమయంలో ప్రభావిత ప్రాంతాల్లో ఎంత మంది ఉన్నారనే వివరాలపై రాష్ట్రాలు వివరాలు సేకరిస్తున్నాయి. అందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అందిన వివరాలను ప్రకటిస్తున్నాయి. తమిళనాడు నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లినవారిలో 20 మంది సురక్షితంగా ఉన్నారని, మరో బృందంలోని 37 మంది, చెన్నై నుంచి ఇంకో బృందంలో వెళ్లిన 49 మంది ఆచూకీ తెలియడం లేదని తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. ఇక మహారాష్ట్ర నుంచి 57 మందితో కూడిన ఒక బృందం, మరో 25 మంది వరకు విడివిడిగా మానస సరోవర్ యాత్రకు



వెళ్లారని, వారి ఆచూకీ ఇంకా లభించలేదని ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తమ రాష్ట్రానికి చెందిన 53 మంది నేపాల్‌లో చిక్కుకుపోయారని కేరళ ప్రకటించింది. ఇక పశ్చిమ బెంగాల్‌కు చెందిన 32 మంది బృందం, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మరో 61 మంది జాడ తెలియడం లేదని విదేశాంగ శాఖ తెలిపింది.

## హీటెక్కిస్తున్న కాంగ్రెస్ రాజకీయం

**హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. క్రమశిక్షణ కమిటీ నివేదికతో వేటుకు రంగం సిద్ధమైందన్న ప్రచారం ఊపందుకున్న వేళ.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భేటీ రాజకీయ ఉత్కంఠను మరింత పెంచింది. సురేఖపై చర్య ఖరారైందా? లేక అధిష్టానం చివరి నిమిషంలో మరో మార్గాన్ని ఎంచుకుంటుందా? అన్నదే ఇప్పుడు కాంగ్రెస్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే సురేఖపై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేయడం తెలిసిందే. ఈ నివేదిక ఏఐసీసీకి చేరడంతో బంతి పూర్తిగా అధిష్టానం కోర్టులోకి వెళ్లింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ కూడా ఈ వ్యవహారం ఏఐసీసీ పరిధిలో ఉందని, ఎలాంటి నిర్ణయం తీసుకున్నా స్వాగతిస్తామని తాజాగా ప్రకటించారు. ఇదే సమయంలో ఖర్గేతో భట్టి బెంగళూరులో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. సురేఖ వ్యవహారంపై ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా భట్టి ఖర్గేకు వివరించినట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అలాగే చిన్నారెడ్డి వ్యవహారంపైనా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణ కమిటీ సిఫారసు బయటకు వచ్చిన తర్వాత సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించడం దాదాపు ఖాయమన్న వాదన బలపడింది. కేబినెట్ నుంచి తక్షణమే తొలగించాలా? లేక మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వరకు ఆగాలా? అన్న అంశంపై అధిష్టానం ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**ఢిల్లీకి ముగ్గురు కీలక నేతలు**

మంత్రి కొండా సురేఖతోపాటు చిన్నారెడ్డి తదితర నేతలకు సంబంధించి క్రమశిక్షణ సంఘం ఇచ్చిన నివేదికను ఏఐసీసీకి పంపిన నేపథ్యంలో ఇప్పుడు అందరి చూపు ఢిల్లీ వైపే ఉంది. అదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి త్వరలో ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్ ఈనెల 31న ఢిల్లీకి వచ్చిన తరువాతే ఈ అంశంపై స్పష్టత వస్తుందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఈ ముగ్గురు అధిష్టానంతో భేటీ అయితే సురేఖపై చర్యతోపాటు తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవలి కాలంలో పెరిగిన అంతర్గత విభేదాలు, నేతల మధ్య సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. సురేఖ, చిన్నారెడ్డితోపాటు ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి తదితర ఎమ్మెల్యేల వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**మురళీ భేటీలో ఏం జరిగింది?**

కొండా మురళీ డిప్యూటీ సీఎం భట్టిని కలిసి తన కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యం గురించి వివరించినట్లు చెబుతున్నారు. సురేఖ కుటుంబం తరపున వివరణ ఇవ్వడంతోపాటు రాజకీయంగా పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయా? అన్న చర్చకు ఈ భేటీ కారణమైంది. అదే సమయంలో సురేఖ మంత్రి హోదాలో తనదైన శైలిలో వరంగల్ జిల్లాలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటుండడం, వివాదాస్పద వ్యాఖ్యల జోలికి వెళ్లకపోవడం గమనార్హం.

## ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో పౌష్టికాహారం..

-మొదటిపేజీ తరువాయి

సదుపాయాలతో నిర్మించిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించనున్నారు. ఈ కిచెన్ ద్వారా 18 మండలాల్లోని 691 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 42,450 మంది విద్యార్థులకు, అలాగే 13 జూనియర్ కాలేజీల్లో చదువుతున్న 6,654 మంది విద్యార్థులకు ప్రతిరోజూ బ్రేక్‌ఫాస్ట్ అందించనున్నారు. విద్యార్థులు ఉదయం పూట అర్థాకలితో పాఠశాలకు వెళ్లకుండా, ఆరోగ్యకరమైన అల్పాహారంతో ఉత్సాహంగా విద్యను అభ్యసించేందుకు ఈ కార్యక్రమం దోహదపడనుందని చెపుతున్నారు నిర్వహకులు. ఈ సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా గంటకు 8 వేల ఇడ్లీలు, 3 వేల దోశలు, 5 వేలకు పైగా పూరీలు తయారు చేసే సామర్థ్యంతో ఈ కిచెన్ ఏర్పాటు చేశామని హరేకృష్ణ మూమెంట్ నిర్వహకులు చెపుతున్నారు. రెండు గంటల్లో 5 వేల మంది విద్యార్థులకు సరిపడా సాంబారు, కూరలను తయారు చేస్తామని తెలిపారు. పక్కా శాఖాహారంతో భోజనాన్ని అందిస్తామని.. 15 నిమిషాల్లోనే వెయ్యి మందికి సరిపడా అన్నం సిద్ధం చేసే పరికరాల అందుబాటులో ఉన్నాయని కిచెన్ ఏజీవిం సందీప్ సింగ్ తెలిపారు. వెజిటబుల్ వాషింగ్, కటింగ్ యూనిట్లతో పాటు మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, ఆర్వో వాటర్ ప్లాంట్, బాయిలర్ ప్లాంట్, సెంట్రల్ గ్యాస్ బ్యాంక్, వ్యర్థ నీటి శుద్ధి ప్లాంట్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు సెంట్రలైజ్డ్ కిచెన్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదుతున్న విద్యార్థులు ఎవరు అర్థాకలితో ఉండకూడదనే నిర్ణయంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకునాణ్యమైన విద్యతో పాటు పోషక ఆహారాలతో కూడిన అల్పాహారం, భోజనం అందించడం మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఆగష్టు 31 నుండి మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ఈ అల్పాహార పథకాన్ని అమలు చేయబోతున్నట్టు ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు తెలిపారు.

## మాకు ఏ భేషజాలు లేవు

-మొదటిపేజీ తరువాయి

పురోగతిని తెలుసుకున్నారు. చిట్యాల ఫ్లైఓవర్ ఈ దసరా నాటికి పూర్తిచేయాలని, మిగుతువి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. 6o2 రహదారి విస్తరణ కోసం ఇప్పటికే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిశామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే తమ ధ్యేయుముని, అందుకోసం తమకు ఎలాంటి భేషజాలు లేవు అని మంత్రి స్పష్టం చేశురు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరోసారి నితిన్ గడ్కరీని.. అవసరమైతే ప్రధానమంత్రిని కలుస్తామున్నారు.

## వైరల్ జ్వరాలు, ఫ్లూపై అప్రమత్తత అవసరం

హైదరాబాద్‌లో కొనసాగుతున్న వర్షాలు, అధిక తేమ కారణంగా వైరల్ జ్వరాలు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లు ఇతర తీవ్రమైన జ్వరాలతో కామినేని హాస్పిటల్స్ ఎల్బీనగర్, కింగ్ కోటి ఆసుపత్రుల్లోని ఓపీ విభాగాలకు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోందని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో జ్వరం వచ్చిన వెంటనే సొంతంగా మందులు వాడకుండా, 72 గంటలకు మించి జ్వరం కొనసాగితే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకోవాలని కామినేని హాస్పిటల్స్ సీనియర్ వైద్యులు సూచించారు.

**11 శాతం పెరుగుదల**

స్థానికంగా డెంగీ పరిస్థితి గత రెండేళ్లతో పోలిస్తే మెరుగ్గా ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు. 2026 జనవరి నుంచి జులై మధ్య వరకు హైదరాబాద్?లో 266 డెంగీ కేసులు నమోదు కాగా, వాటిలో 127 లాబొరేటరీ ద్వారా నిర్ధారణ అయ్యాయి. ఇదే సమయంలో 2025లో 570, 2024లో 821 కేసులు నమోదయ్యాయి. అయితే దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటి వరకు 33,000కు పైగా డెంగీ కేసులు, 9,000కు పైగా హెచ్1ఎన్1 కేసులు నమోదయ్యాయి. గత ఏడాది జులైతో పోలిస్తే ఇన్?ఫ్లుయెంజా కేసుల్లో 11 శాతం పెరుగుదల నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

**సొంత వైద్యం చేయకూడదు**

కామినేని హాస్పిటల్స్, జనరల్ మెడిసిన్ విభాగం హెచ్?వోడీ, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డా.ఎం.స్వామి మాట్లాడుతూ, "హైదరాబాద్?లో డెంగీ కేసులు గత రెండేళ్లతో పోలిస్తే తగ్గడం సానుకూల పరిణామం. అయితే ప్రస్తుతం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. సీజనల్ వైరల్ జ్వరాలు, హెచ్1ఎన్1 ఫ్లూ, డెంగీ ప్రారంభ దశలో మొదటి 48 గంటల్లో దాదాపు ఒకే విధమైన లక్షణాలు కనిపించవచ్చు. డెంగీ తరహా లక్షణాలతో వచ్చే అనేక మంది రోగుల్లో పరీక్షలు నెగిటివ్?గా వస్తుండగా, వారు తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న సందర్భాలు ఉన్నాయి. జ్వరం 3 రోజులకు మించి కొనసాగితే దానంతట అదే తగ్గిపోతుందని భావించకుండా, అదే రోజు వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఓవర్-ది-కౌంటర్ మందులతో సొంత వైద్యం చేయకూడదు" అని సూచించారు. సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డా.హరి కిషన్ మాట్లాడుతూ వైరల్ జ్వరాలకు సొంతంగా యాంటీబయాటిక్స్ తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని, పైగా యాంటీబయాటిక్స్?కు నిరోధకత పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు.

RNI : APTEL/26/A2367 OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వర్ణసాగరం
తిరుపతి తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ.40 వేల విలువైన వస్తువుల విరాళం





**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 27**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం లక్కవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన పలువురు దాతలు రూ. 40,000 విలువైన వస్తువులను బహూకరించారు. ఇందులో భాగంగా రూ. 34,000 విలువైన టెలివిజన్ కోసం కంకణాల పవన్, నవీన్ (రూ. 6,000), శీలం శ్యామ్ (రూ. 6,000), మసి శ్రీరాములు, సురేష్ (రూ. 5,000), రామ పంగు సైదులు (రూ. 5,000), కుమ్మరి ఏడుకొండలు, కిరణ్ (రూ. 5,000), కుమ్మరి కొండలు, శేఖర్ (రూ. 3,000), సాలె బాబు (రూ. 2,000), కూరపాటి భూపతి (రూ. 2,000) ఆర్థిక సాయం అందించగా, రూ. 4,000 విలువైన లామినేషన్ మిషన్‌ను కంకణాల వేలాద్రి, రూ. 2,000 విలువైన ఆట వస్తువులను కుమ్మరి సుశీల (రూ. 1,000), కుమ్మరి సులోచన (రూ. 1,000) పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి తల్లాడ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు మొక్క రంగయ్య, సర్పంచ్ ఆళ్ళ నవ్యారెడ్డి, బుర్ర నర్సిరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి పాల్గొని దాతలను సన్మానించారు.

# వరిగొండ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో నూతన జంటలకు తాళిబొట్టు కానుక

**తోటపల్లిగూడూరు,స్వర్ణ సాగరం ఆగస్టు 27**

మండలంలోని వరిగొండ పంచాయతీలో వెలసిన శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయం భక్తి, దానధర్మాలకు నిలయంగా నిలుస్తోంది. పేద, సామాన్య కుటుంబాలకు అండగా నిలిచే ఉద్దేశంతో ఆలయ చైర్మన్ కోడూరు రాజేశ్వరి, ఆమె ధర్మపత్ని కోడూరు చినబాబు రెడ్డి దంపతులు ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.వరిగొండ శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వివాహం చేసుకునే ప్రతి నూతన జంటకు తాళిబొట్టును బహుమతిగా అందజేస్తున్నారు. వివాహ సమయంలో పేద, సామాన్య కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని కొంతైనా తగ్గించాలనే



ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.అమ్మవారి దివ్య సన్నిధిలో వివాహ బంధంతో ఒక్కటయ్యే ప్రతి జంట సుఖసంతోషాలతో జీవించాలనే సత్సంకల్పంతో తాళిబొట్టు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సేవను కొనసాగిస్తున్నామని తెలిపారు.వరిగొండ శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో వివాహం చేసుకునే పేద, సామాన్య కుటుంబాల వారు ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు కోరారు. నూతన దంపతులపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కోడూరు రాజేశ్వరి, కోడూరు చిన్నబాబు రెడ్డి తెలిపారు.

# శ్రీ వేళాంగిణి మాత వార్షిక మహోత్సవాలకుస్వీకారం

### సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో ఘనంగా వేడుకలు పోస్టర్ ఆవిష్కరణ



**తోటపల్లిగూడూరుస్వర్ణ సాగరం ఆగస్టు 27**

నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం కొత్తకోడూరులో వెలసి ఉన్న శ్రీ వేళాంగిణి మాత పుణ్యక్షేత్రంలో వార్షిక మహోత్సవాలను సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు విచారణ గురువు ఫాదర్ పినపాటి లోకాస్ రాజ్ తెలిపారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఫాదర్ లోకాస్ రాజ్ మాట్లాడుతూ, వార్షిక మహోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 7వ తేదీ ఉదయం ప్రత్యేక ప్రార్థనలు, అఖండ జపమాల ప్రారంభం, దివ్య బలిపూజతో పాటు వేలంగిని మాత తేరు ప్రదక్షిణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే ఆగస్టు 29వ తేదీ నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు ప్రతిరోజూ పూజా కార్యక్రమాల అనంతరం బైబిల్ గ్రంథంలోని మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రల ఆధారంగా రూపొందించిన చలనచిత్రాలను భక్తుల కోసం ప్రదర్శించనున్నట్లు చెప్పారు.భక్తుల సౌకర్యార్థం సెప్టెంబర్ 7, 8, 9 తేదీల్లో ఆత్మకూరు బస్టాండ్ నుంచి శ్రీ వేలంగిని మాత పుణ్యక్షేత్రం వరకు ప్రత్యేక బస్సు సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఫాదర్ లోకాస్ రాజ్ వెల్లడించారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, స్నానాలకు నీరు, వసతి, భోజన సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వార్షిక మహోత్సవాలకు పరిసర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఫాదర్ లోకాస్ రాజ్ పేర్కొన్నారు. భక్తులు మహోత్సవాల్లో పాల్గొని వేలంగిని మాత ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.ఈ మీడియా సమావేశంలో సహాయ గురువులు అలెక్స్, ప్రేమ్ రాజ్‌తో పాటు పుణ్యక్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# యాదవ సంఘం బంగారుపాళ్యం మండల ఉపాధ్యక్షులుగా వాసాల శివకుమార్ యాదవ్

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 27**



చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం అఖిలభారత యాదవ మహా సంఘం మండల ఉపాధ్యక్షులుగా వాసాల శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం పత్రిక ముఖంగా వాసాల శివకు మార్ మాట్లాడుతూ, యాదవుల కోసం తమ వంతు బంగారుపాలెం మండల పరిధిలో కృషి చేస్తానని, తనకు వచ్చిన ఈ అవకాశంతో మండలంలోని యాదవులను మరింత ముం దుకు తీసుకువెళతానని వాసాల శివకుమార్ తెలిపారు. చిత్తూరు జిల్లా అఖిలభారత యాదవ మహా సంఘం అధ్యక్షులు పి. నవీన్ కుమార్ కు యాదవ సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్లాస్టిక్ రహిత కనిగిరియే లక్ష్యం - మున్సిపల్ కమిషనర్ శ్రీధర్

### గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల



**కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 27**

స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కొరకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రూపొందించిన “పరిసరాల పరిశుభ్రత – ఆరోగ్యానికి భద్రత” అనే కరపత్రాన్ని గురువారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ సంయుక్తంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ పి. శ్రీధర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.మార్కాపురం జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ శాఖలతో పాటు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనివన్నారు.తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను ఇంట్లోనే వేరు చేయాలని, వీధులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం చట్టరీత్యా నేరమని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పిలుపునిచ్చారు.వీలైతే తడి చెత్తతో ఇంట్లోనే సేంద్రీయ ఎరువును తయారు చేసుకోవాలని సూచించారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ నియమాలపై అవగాహన పెంచుకొని పరిశుభ్రత ఇంటి నుంచే ప్రారంభం కావాలని, మన పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నయాబ్ రసూల్, ఐటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంషీర్ అహమ్మద్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ జిల్లా కమిటీ మెంబర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆలపాటి గిరిధర్

**కాణిపాకం, స్వర్ణ సాగరం ఆగస్టు 27:**



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆలపాటి గిరిధర్ , వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 2025 -2026 ఫిజిక్స్ సెమిస్టర్ ద్వితీయ సంవత్సరంలో 10/10

### విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

### అభినందించిన ప్రిన్సిపాల్ విశ్వక్సేనారెడ్డి



**గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 27**

గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో 2025–26ద్వితీయ విద్యా సంవత్సరం సెమిస్టర్ ఫిజిక్స్ సబ్జెక్టులో 10/10మార్కులు పొందిన విద్యార్థులకు కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పి శేషమణి(ఎఫ్ ఈ డి) తన సొంత నిధులతో విద్యార్థులకు ప్రోత్సాహక పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వక్సేనారెడ్డి ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను అభినందించారు.

# తొలిదశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే చికిత్స సులభం,



**స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,**

క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో సరైన వైద్యం పొందడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే వ్యాధి నుంచి రక్షించుకోవచ్చని చిలీ దేశంలోని అటకామా యూనివర్సిటీ వైద్య విభాగం ఆచార్యులు డాక్టర్ జె. హరిబాబు అన్నారు.ఎస్‌వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తిలో గురువారం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జె. హరిబాబు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ క్యాన్సర్ అంటే తప్పనిసరిగా మరణమే అనే అపోహను ప్రజలు వీడాలని సూచించారు. అనేక రకాల క్యాన్సర్లను ప్రారంభ దశలో గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స అందించవచ్చని తెలిపారు. అలాగే సైన్స్, పరిశోధనా రంగాల్లో విద్యార్థులకు ఉన్న వివిధ కెరీర్ అవకాశాలను వివరించారు.కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. గంగారామ్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులను సమాజం ఆదరించి, వారికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ అవగాహన సదస్సు విద్యార్థులకు క్యాన్సర్‌పై విజ్ఞానంతో పాటు పరిశోధన, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించిందని సదస్సు కన్వీనర్ డాక్టర్ సి. నాగేశ్వరరెడ్డి అన్నారు.అనంతరం సదస్సు నిర్వాహకులు ముఖ్యఅతిథి డాక్టర్ జె. హరిబాబును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ రమేష్‌బాబు, కన్వీనర్ డాక్టర్ సి. నాగేశ్వరరెడ్డి, డాక్టర్ హరిబాబు, డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ సాంసన్‌రాజు, డాక్టర్ పి. వేణుగోపాల్, శ్రీమతి ఎస్. పద్మావతి, డాక్టర్ డి. భాస్కర్, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ తులసి, డాక్టర్ కే. సుబ్బారావు తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డి ఈ ఓను కలిసిన సైకాలజిస్ట్ డాక్టర్ కె.టి.సి. పాపారాయుడు

**కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 27**



కెరీర్ ఉ మెంటల్ హెల్త్ కౌన్సిలర్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కె.టి.సి. పాపారాయుడు కనిగిరి డిప్యూటీ డిఈఓ సంజీవి ని కనిగిరి ప్రభుత్వ పాఠశాల నందు మర్యాదపూర్వకంగా కలిషి శాలువాతో సత్కారిం చారు.ఈ సందర్భంగా జిల్లా లోని విద్యార్థుల మానసిక ఆరోగ్యం,కెరీర్ మార్గదర్శక త్వం, పరీక్షల ఒత్తిడి, వ్యక్తిత్వ వికాసం, తల్లిదండ్రుల అవగాహన, ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ సంబంధిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరంపై చర్చించారు.విద్యార్థులు సరైన సమయంలో తమ సమస్యలను గుర్తించి, అవసరమైన మార్గదర్శకత్వం పొందేలా పాఠశాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని డాక్టర్ కె.టి.సి. పాపారాయుడు వివరించారు.ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహన కల్పించడం, కెరీర్ ఎంపికలో సరైన దిశానిర్దేశం చేయడం, మానసికంగా ధైర్యంగా ఉండేలా ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.డిప్యూటీ డిఈఓ ఈ కార్యక్రమాలపై సానుకూలంగా స్పందించి విద్యార్థుల సంక్షేమం మరియు అభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాల నిర్వహణకు సహకరిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తులో ప్రత్యేక అవగాహన మరియు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలనే అంశంపై కూడా చర్చ జరిగింది.

swarna sagaram_Swarna sagaram.qxd 8/28/2026 12:21 AM Page 2



## కాణిపాక వినాయక స్వామివారిని దర్శించుకున్న సిక్కిం రాష్ట్ర మంత్రి బోజ్ రాజ్ రాయి

**కాణిపాకం, స్వర్ణ సాగరం ఆగస్టు 27 :**



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దర్శించు కున్న సిక్కిం రాష్ట్ర మంత్రివర్యులు భోజ్ రాజ్ రాయ్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా చిలక వాహనంపై విహరించిన గణనాథుడు

**కాణిపాకం స్వర్ణ సాగరం ఆగస్టు 27:**



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయము నందు గురువార శ్రావణ పౌర్ణమి సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకము, కల్యాణోత్సవం, మరియు శ్రీ సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారికి చిలుక వాహనంపై వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా కాణిపాకం చెందిన రేపాకుల కుటుంబ సభ్యులు, మోహన్ శెట్టి వారి సోదరులు నిర్వహిస్తారు, ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈ.వో శ్రీ పెంచల కిషోర్ , తదితరులు ఉన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర దేవదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ జీ.వి.శేఖర్



**కాణిపాకం, స్వర్ణసాగరం ఆగస్టు 27:**

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ జి వి.శేఖర్ , కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ,వో పెంచల కిషోర్ , తర్వాత ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి ఈ.వో తో చర్చించారు, ఈ కార్యక్రమంలో ఏఈలు అరవింద్, శివాంజనేయులు, పవన్, తదితరులు ఉన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై నాయుడుపేటలో అవగాహన కార్యక్రమాలు




**నాయుడుపేట(స్వర్ణ-సాగరం)ఆగస్టు 27**

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నాయుడుపేటలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,దిశా విభాగం సహకారంతో నవజీవన్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. నాయుడుపేటలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్ఐవి వ్యాప్తి, నివారణ చర్యలు, చికిత్సపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నవజీవన్ సంస్థ ప్రాజెక్టు నిర్వాహకులు కె. బాలాజీ హెచ్ఐవి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, చికిత్స, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షకు దూరంగా ఉండాల్సిన అంశాలను వివరించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మల్లిఖార్జున్, ఉపాధ్యాయులు సి.హెచ్. చంద్రశేఖర్, పి. శివకుమార్ పాల్గొన్నారు.అలాగే నవజీవన్ సంస్థ ప్రతినిధులు ఎం. సాయిలక్ష్మి, పి. ధనలక్ష్మి, ఆర్. భువనేశ్వరి, సహాయక నర్సు మంత్రసాని జి.శ్రీలత,శారీరక విద్యా ఉపాధ్యా యులు, 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం నాయుడుపేట మండలం చిగురుపాడు గ్రామంలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ, సమావేశం నిర్వహించారు.ఈ ర్యాలీలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొని హెచ్ఐవి నివారణపై అవగాహన సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.కార్యక్రమంలో భాగంగా జి. శ్రీలత ఆధ్వర్యంలో 15 మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి, పరీక్ష ఫలితాలను వారికి తెలియజేశారు.హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, సరైన సమాచారాన్ని ఇతరులకు కూడా చేరవేయాలని నిర్వాహకులు సూచించారు.

# నేతన్నల నేస్తం పథకంపై కూటమి ప్రభుత్వం భరోసా...!

### సంబంధిత మంత్రి కూడా హామీ ఇవ్వడం జరిగింది...!

### నేతన్నలు స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు రుణం తీర్చుకోవాలి..!

### కూరపాటి. శంకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ సత్యవేడు నియోజకవర్గం

**స్వర్ణ సాగరం సత్యవేడు.**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కోఆర్డినేటర్



శంకర్ రెడ్డి ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటూ మగ్గం నేసే చేనేత కార్మికులు ప్రతి నేతన్నకూ సేవలో భాగంగా కూటమి ప్రభుత్వం ఈ పథకంను అందజేస్తున్నారు. మొదటి విడతలో 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నారు. రెండో విడతగా త్వరలోనే అర్హులకు ఆర్థికసాయం అందబోతుంది. కొత్తగా రాష్ట్రంలో 36,617 దరఖాస్తులు. ఈ నెలాఖరు వరకూ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను గుర్తించనున్నారు. ఆ వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో నేతన్నల సేవలో నిధులు జమ చేయడం జరుగుతుంది. అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చేనేతల వెంటే కూటమి ప్రభుత్వం ఉంటుంది. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా నేతన్నల సేవలో పథకం అమలు చేస్తున్నారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం అన్నారు.

# ప్రజల ఆరోగ్యమే నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ లక్ష్యం..

### ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లతో పల్లె ప్రజలకు ఆరోగ్య భరోసా

### సత్యవేడు నియోజకవర్గం ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయడమే ధ్యేయం: ఎమ్మెల్యే ఆదిమూలం

**వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఆగస్టు 27**



వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం గ్రామపంచాయతీలో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను ప్రారంభించిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే పరమావధిగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లోనే మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను నిర్మించడం, బలోపేతం చేయడం జరుగుతోందని తెలిపారు.ప్రజలు అనారోగ్యానికి గురైన తర్వాత ఆసుపత్రి కోసం దూర ప్రాంతాలకు పరుగులు తీయకూడదు..లి వైద్యం వారి ఇంటి ముంగిటకే చేరాలి అన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆదిమూలం వివరించారు.

**పేదల ఆరోగ్యానికి పెద్ద అండ...**గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్యం వస్తే ప్రైవేట్ ఆసుపత్రుల్లో భారీగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. అలాంటి కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించి, ప్రాథమిక ఆరోగ్య సేవలను ప్రజలకు ఉచితంగా, సమీపంలోనే అందించడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా కేవలం సాధారణ వైద్యం మాత్రమే కాకుండా వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స, ఆరోగ్య అవగాహన వంటి సమగ్ర సేవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అధికారిక మార్గదర్శకాల ప్రకారం బీపీ, మధుమేహం, క్షయ వంటి వ్యాధుల స్క్రీనింగ్‌తో పాటు తల్లి–శిశు ఆరోగ్యం, టీకాలు, నోటి ఆరోగ్యం, కంటి–చెవి సమస్యల ప్రాథమిక సంరక్షణ, వృద్ధుల ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం వంటి సేవలు కూడా అందించే విధంగా ఈ కేంద్రాలను రూపొందించారు.వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే.. వ్యాధిని ముందుగానే గుర్తించి నివారించడం ఎంతో ముఖ్యం” అని ఆదిమూలం పేర్కొన్నారు.ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, బీపీ––షుగర్ వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే తీవ్ర ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని తెలిపారు.అవసరమైనప్పుడు టెలీ కన్సల్టేషన్ వంటి సాంకేతిక సేవల ద్వారా వైద్య సలహాలు అందించడం, ఉన్నత స్థాయి వైద్యం అవసరమైన వారికి తదుపరి ఆసుపత్రులకు మార్గనిర్దేశం చేయడం ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్యం మరింత చేరువవుతుందని చెప్పారు.ప్రతి గ్రామానికి ఆరోగ్య భరోసా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనేది కేవలం ఒక భవనం కాదని.. ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించే కేంద్రం అని ఎమ్మెల్యే ఆదిమూలం అభివర్ణించారు.ప్రజల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతాయని, ఆరోగ్య సేవలు గ్రామస్థాయిలోనే అందుబాటులోకి రావడం వల్ల సమయం,ప్రయాణఖర్చులు,వైద్యఖర్చులుతగ్గుతాయని తెలిపారు.

**జవీ చంద్రబాబు ఆలోచన..ప్రజల ఆరోగ్యానికి ఆచరణ...**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని ఆదిమూలం పేర్కొన్నారు.సత్యవేడు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రజల ఆరోగ్యం కాపాడటం అంటే కుటుంబాలను కాపాడటమే.. ప్రతి పేదవాడికి అందుబాటులో వైద్యం ఉండాలి.. అదే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ప్రభుత్వ సంకల్పం.. అదే సత్యవేడు ప్రజల కోసం మా లక్ష్యం అని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు....

**ఏది ఏమైనాఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌తో ప్రజలకు ప్రయోజనాలు...**గ్రామానికి సమీపంలోనే ప్రాథమిక వైద్యం,ఉచిత ప్రాథమిక ఆరోగ్య సేవలకు అవకాశం,బీపీ, షుగర్ తదితర వ్యాధుల ముందస్తు గుర్తింపు,అవసరమైన మందులు, ప్రాథమిక నిర్ధారణ సేవలు,..తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణ,టీకాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,టెలీ కన్సల్టేషన్ ద్వారా వైద్య సలహాలు,వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మెరుగైన సంరక్షణ,అవసరమైన వారికి ఉన్నత స్థాయి వైద్యానికి రిఫరల్,పేద కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గింపు...

# మానవత్వం చాటుకున్న మున్సిపల్ కమిషనర్..

### జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక చేయూత



**నాయుడుపేట (స్వర్ణ-సాగరం), ఆగస్టు 27:**

నాయుడుపేట పట్టణంలో కొన్నేళ్లుగా పాత్రికేయుడిగా సేవలందిస్తూ అందరికీ సుపరిచితుడైన కందాటి రజనీకాంత్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలిసిందే.రజనీకాంత్ మృతితో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఈ నేపథ్యంలో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజ్లులుల్లా మానవతా దృక్పథం తో స్పందించారు.రజనీకాంత్ కుటుంబానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఈ ఆర్థిక సహాయాన్ని రజనీకాంత్ కుమారుడు కందటి ధనుష్‌కు కమిషనర్ తన చేతుల మీదుగా అందజేశారు.కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలవడం పట్ల పలువురు కమిషనర్‌ను అభినందించారు.ప్రజా సేవతో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.జర్నలిస్ట్ కుటుంబానికి కమిషనర్ అందించిన ఈ ఆపన్నహస్తం మానవీయతకు ప్రతీకగా నిలిచింది.

## తెలుగు భాష సృజనాత్మక పోటీలు

**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ**



ఈ నెల 29 వ్యవహారిక భాషా పితామహులు గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కల్లి వెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని గురువారం గిడుగు జయంతి సందర్భంగా విద్యార్థులకు సృజనాత్మక పోటీల్లో భాగంగా పాఠశాలలో ఆసక్తి గల విద్యార్థులకు పద్య పఠన, వ్యాసరచన, కవితలు, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వాణి మాట్లాడుతూ ముందస్తు కార్యక్రమంలో భాగంగా నేడు (28-08-2026) పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు పుస్తకాలు బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవద్దు జగన్,

### టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు,



**స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,**

బీసీల రాజకీయ సాధికారతకు కీలకమైన 34 శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు వైసీపీ అధినేత జగన్‌రెడ్డిని కోరారు. టీడీపీకి బీసీలు అండగా నిలిచారనే కక్షతో వారి రిజర్వేషన్లకు ఆటంకం కలిగించడం సరికాదన్నారు.ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని పూసలవీధిలో పర్యటించిన ఆయన ప్రజలకు ఎన్డీఏ కూటమి రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు ఉపయోగపడే 34 శాతం రిజర్వేషన్లను అడ్డుకునేందుకు వైసీపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఉమేష్‌రావు ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన నాయకులు రామాంజనేయులు, బిర్రు ప్రతాపరెడ్డితో హైకోర్టులో కేసులు వేయించారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో బీసీలకు దక్కాల్సిన 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించడం వల్ల 17 వేలకుపైగా రాజకీయ పదవులు బీసీలకు దూరమయ్యాయని ఆరోపించారు. బీసీలకు రాజకీయ సాధికారత కల్పించేందుకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరించిన సీఎం చంద్రబాబునాయుడిని ఆయన అభినందించారు.గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రూప్-1 పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని ఉమేష్‌రావు ఆరోపించారు. అర్హతలు, నియామక ప్రక్రియపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు.వైసీపీ పాలనలో బీసీలపై అణచివేత చర్యలు కొనసాగాయని, తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య, అమర్నాథ్‌గౌడ్ తదితర బీసీ నాయకుల హత్యలను ఆయన ప్రస్తావించారు. ఇకనైనా బీసీ వ్యతిరేక విధానాలను విడనాడాలని జగన్‌రెడ్డిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు, తంగేళ్లపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, తిరుపతి పార్లమెంటు నాయకులు పూల శేఖర్, శంకరయ్య, సుబ్రహ్మణ్యం, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 8/28/2026 12:21 AM Page 3



# బాలికల భద్రతే లక్ష్యం..

## నాయుడుపేట పోలీసుల అవగాహన బాట

### 250 మంది విద్యార్థినులకు భద్రతా పాఠాలు.. సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై పోలీసుల చైతన్యం

### మహిళా భద్రత నుంచి సైబర్ నేరాల వరకు.. విద్యార్థినులను అప్రమత్తం చేసిన పోలీసులు



నాయుడుపేట (స్వర్ణ-సాగరం), ఆగస్టు 27:

నాయుడుపేట పట్టణంలోని ఎల్.ఏ. సాగరం బాలికల వసతి గృహంలో మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సుమారు 250 మంది విద్యార్థిను లతో నేరుగా మాట్లాడి మహిళల భద్రత, స్వీయ రక్షణకు సంబంధించిన కీలక అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు, బాలికలు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, సమస్యలను వెంటనే తెలియజేయా లని సూచించారు.అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు, అనుమానాస్పద సందేశాలు, ఫోన్ కాల్స్‌కు స్పందించ వద్దని విద్యార్థినులకు సూచించారు.మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించి,వాటికి దూరంగా ఉండడం తో పాటు తోటి విద్యార్థులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.విద్యార్థినులతో పోలీసులు స్నేహ పూర్వకంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రజల భద్రతే ప్రధాన ధ్యేయంగా పోలీసు శాఖ నిర్వహిస్తున్న ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు బాటలు వేస్తున్నాయి.మహిళలు, బాలికల భద్రతకు పెద్దపీట వేస్తూ పోలీసు శాఖ చేపడుతున్న చర్యలు అభినంద నీయమని పలువురు పేర్కొన్నారు.ఎస్పీ సుబ్బా రాయుడు, డీఎస్పీ చెంచుబాబు ఆదేశాల మేరకు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శివశంకర్ సమన్వయంతో కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.ప్రజలతో నిరంతరం మమేకమవుతూ భద్రతపై అవగాహన పెంచుతున్న పోలీసు శాఖ సేవా దృక్పథాన్ని విద్యార్థినులు అభినందించారు.మహిళా భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై ఒకేసారి అవగాహన కల్పించిన ఈ కార్యక్రమం విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్నవారు గడువులోపు పత్రాలు సమర్పించాలి





### తహసీల్దార్ కవిత

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 27

ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు గడువులోగా తమ పత్రాలను బిఎల్వోలు లేదా సంబంధిత అధికారులకు సమర్పించాలని హుజూర్‌నగర్ తహసీల్దార్ బండ కవిత సూచించారు.గురువారం 19వ వార్డు పరిధిలోని వివియమ్ స్కూల్‌లో బూత్ నంబర్లు 224,225లలో ఎస్ఐఆర్ గ్రామసభ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అట్లూరి హరిబాబు,మంజుల,ఎండి. అజీజ్ పాషాలతో కలిసి తహసీల్దార్ హాజరై బిఎల్‌ఓ లు మరియు బిల్ఏ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతోందన్నారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఓటర్లు అప్రమత్తంగా ఉండి తమ హక్కును కాపాడుకోవాలని కోరారు.సభలో పలు ఫిర్యాదులపై సలహాలు, సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సందీప్, బిఎల్వోలు పునుగుపాటి సరళ,అన్వర్ బేగం,హేమలత, తిరుపమ్మ, ప్రత్యూష, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి వినియోగంపై పోలీసుల నిఘా..

## నలుగురికి పరీక్షలు



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండలంలో గంజాయి వినియోగం, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు స్థానిక పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగించారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక ఎస్సై హరి ప్రసాద్ తమసిబ్బంది ఆధ్వర్యంలో నలుగురు వ్యక్తులను గుర్తించి వారికి గంజాయి వినియోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో నలుగురికీ గంజాయి వినియోగం లేదని అందరూ నెగెటివ్‌గా నిర్ధారణ అయ్యారు.యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు కోరారు.

# వికలాంగుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమం: గిద్దె రాజేష్



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 27



వికలాంగుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ తెలిపారు. గురువారం చివ్వెంల మండలం దురాజ్‌పల్లిలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి 8వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి.రాజేష్ సంఘం జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసిన అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ..ఎర్రకోట,గోల్కొండ కోటలపై వికలాంగుడే జాతీయ జెండా ఎగరేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.కేవలం సంక్షేమ పథకాలతో సమస్యలు తీరవని,నిర్ణయాధికార వ్యవస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.దేశానికి నరేంద్ర మోడీ,తెలంగాణకు రేవంత్ రెడ్డిలే చివరి సకలాంగుల పాలకులుగా మిగిలేలా రాజ్యాధికార పోరాటాన్ని గ్రామాల నుంచి జాతీయ స్థాయి వరకు విస్తరిస్తామని పిలుపునిచ్చారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.రూ.6,000 పెన్షన్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం,ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు,అట్రాసిటీ చట్టం అమలు,బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ,స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. హామీలు నెరవేర్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు,జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి, నాయకులు పేర్ల సోమయ్య యాదవ్,మున్నా మధు యాదవ్,గుండు శ్రీనివాస్ గౌడ్,కొండ సైదులు యాదవ్, జిల్లేపల్లి శివకృష్ణ,రుక్సానా,క్రాంతి,భువనగిరి భద్రయ్య,శ్రీకాంత్,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌కు చెక్.. నిందితుడికి 10 రోజుల జైలు

### మద్యం మత్తులో కంటైనర్ లారీ డ్రైవింగ్..రూ.12,500 జరిమానా

### ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: నాయుడుపేట పోలీసులు



నాయుడుపేట (స్వర్ణ-సాగరం)ఆగస్టు 27:

నాయుడుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లం జంక్షన్ సమీపంలో మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా కంటైనర్ లారీ నడిపి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించిన డ్రైవర్‌కు నాయుడుపేట కోర్టు శిక్ష విధించిం ది.తమిళనాడు ప్రాంతానికి చెందిన డ్రైవర్ తియగ రాజన్‌పై నాయుడుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు అనంతరం ఆధారాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కేసును విచారించిన నాయుడుపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి పి.మీనాక్షి సుందరి నిందితుడి కి 10 రోజుల జైలు శిక్ష విధించారు.అదే విధంగా రూ. 12,500 జరిమానా కూడా విధించినట్లు నాయుడుపేట పట్టణ సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై ఎం.శివశంకరరావు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని సూచించారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు.అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు వాహనం నడిపే సమయంలో తన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.రోడ్డు భద్రతను కాపాడేందుకు నాయుడుపేట పోలీసులు చేపడుతున్న కఠిన చర్యలు ప్రజల ప్రాణాల రక్షణకు దోహదపడుతున్నాయని స్థానికులు అభినందిస్తున్నారు.

# జానపద పురస్కార అవార్డు అందుకున్న డప్పు కళాకారిణి మొద్దుల నాగమణి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 27



తెలంగాణ ప్రభుత్వం-భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారులూ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా జానపద పురస్కార అవార్డును మఠంపల్లి మండలానికి హనుమంతులగూడెం గ్రామానికి చెందిన డప్పు కళాకారిణి మొద్దుల నాగమణి అవార్డు అందుకున్నారు.సూర్యాపేట జిల్లా సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వంగా శ్రీనివాస్ గౌడ్ మరియు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగన్న,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు వీరు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల నాగార్జున జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆకారపు జయ,ప్రధాన కార్యదర్శి బండి రాధాకృష్ణ చేతుల మీదుగా మొద్దుల నాగమణి అవార్డు నీ అందుకున్నది.అవార్డు అందుకున్న సందర్భంగా మొద్దుల నాగమణి నీ సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం అభినందనలు తెలిపినారు. మొద్దుల నాగమణి మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉన్నదని అన్నారు. అంతరించిపోతున్న డప్పు కళను విస్తృతం చేస్తానని అన్నారు.అవార్డు రావడానికి కృషి పట్ల ఆమె భర్త మొద్దుల లక్ష్మయ్య, డప్పు అమరవరపు సతీష్ కీ సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందానికి కృతజ్ఞతలు తెలిపింది.ఇట్టి కార్యక్రమంలో అమరవరపు సతీష్, మార్తా,అపర్ణ,లావణ్య,రాణి,కల్పనా,స్వరూప,జ్యోతి, రమణ, భువన, గంగ తదితరులు పాల్గొన్నారు.

# వరిగొండ శక్తి మాత మహత్యం పోగొట్టుకున్న డాలర్ తిరిగి స్వాధీనం

## శ్రీ జ్వాలాముఖి మహత్యం గురించి భక్తులలో పెరిగిన మరింత విశ్వాసం

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 27



ఇటీవల శ్రీ జ్వాలాముఖి అమ్మవారి కుంభాభిషేకం వైభవంగా ఆలయ చైర్ పర్సన్ కామిరెడ్డి రాజేశ్వరి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో వైభవ ంగా నిర్వహించారు. కుంభాభిషేకాల చివరి రోజు అన్నప్రసాద వితరణ సందర్భంగా కోలాహలంగా ఉన్న భక్తుల జన సందో హంలో ఓ భక్తురాలు అత్యంత విలువైన బంగారు డాలర్ పోగొట్టుకుంది ఈ విషయమై భక్తురాలు ఆలయ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. పోగొట్టుకున్న డాలర్ మరో భక్తురాలికి చిక్కడంతో ఆమె మనసు తీవ్ర ఆందోళనకు గురికావడం శక్తి మాత ఆమెను పదేపదే హెచ్చరించడం తిరిగి ఆ డాలర్ స్వయంగా తీసుకువచ్చి ఆలయ చైర్పర్సన్ కామిరెడ్డి రాజేశ్వరి శ్రీనివాసుల రెడ్డి దంపతులకు అప్పచెప్పారు. ఈ సంఘటన భక్తులను తన్మయపరిచింది. విలువైన డాలర్ తిరిగి అసలు వ్యక్తులకు చేరడం అందరిని ఆశ్చర్యపరిచింది. కుంభాభిషేకాలు వైభవంగా ముగియడం పోగొట్టుకున్న భక్తురాలి డాలర్ తిరిగి అప్పజెప్పడం నిజంగా శ్రీ జ్వాలాముఖి అమ్మవారి మహత్యం గా భక్తులు భావిస్తున్నారు. ఈ సంఘటనతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు

swarna sagaram_Swarna sagaram.qxd 8/28/2026 12:21 AM Page 4



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# సి.ఎం.ఆర్. కంపెనీలో ర్యాపిడ్ డ్రగ్ స్క్రీనింగ్ పరీక్షలు




**స్వర్ణ సాగరం ఏర్పేడు, ఆగస్టు 27:**

గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచడమే లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీసులు విస్తృత చర్యలు చేపడుతున్నారు.జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా మత్తు పదార్థాల వినియోగంపై నిఘా పెంచారు.ఇందులో భాగంగా రేణిగుంట డీఎస్పీ పర్యవేక్షణలో రాజులపాలెంలోని సీఎంఆర్ కంపెనీలో ర్యాపిడ్ డ్రగ్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఏర్పేడు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సుమారు 100 మంది కార్మికులకు బయో డ్రగ్ ర్యాపిడ్ టెస్ట్‌లు నిర్వహించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.స్క్రీనింగ్‌లో పాజిటివ్‌గా వచ్చిన వారి విషయంలో నిబంధనల ప్రకారం తదుపరి విచారణ చేపడతామని అధికారులు పేర్కొన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బయో డ్రగ్ ర్యాపిడ్ టెస్ట్ కిట్లతో నిరంతర నిఘా కొనసాగుతోందన్నారు.యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలని పోలీసులు సూచించారు.యువత తమ సమయాన్ని విద్య, ఉపాధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కోసం వినియోగించాలని పిలుపునిచ్చారు.తిరుపతి జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు తనిఖీలు, ర్యాపిడ్ స్క్రీనింగ్ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

# ఓవర్ లోడ్ టిప్పర్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...!

**స్వర్ణ సాగరం, పిచ్చటూరు**



తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం కీలపూడి వద్ద జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్. ఇసుక, గ్రావెల్ టిప్పర్ వాహనాలను తనిఖీ చేశారు . పిచ్చాటూరు మండలం కీలపూడి పంచాయతీ పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌తిరుగు ప్రయాణంలో చిత్తూరు జిల్లా నింద్ర క్రాస్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న నింద్ర సీఐ భాస్కర్‌ను గమనించిన కలెక్టర్ కారు దిగి తనిఖీలపై ఆరా తీశారు. కలెక్టర్ వెంకటేశ్వర్ పలు వాహనాలను స్వయంగా తనిఖీ చేశారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఐకు సూచించారు.

# వి.కోట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

**వి కోట స్వర్ణ సాగరం ఆగస్టు 27:**



చిత్తూరు జిల్లా వి.కోట మండలం ప్రభుత్వం త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల నందు అధికారులు మరియుసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పలమనేరు డీఎస్పీ డేగలప్రభాకర్ పేర్కొన్నారు. అందులో భాగంగా వి.కోట పోలీస్ స్టేషన్ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పాటు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల వేళ గ్రామాల్లో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. మండల పరిధిలో శాంతి భద్రతల గురించి సీఐతో చర్చించారు. పోలీస్ రికార్డ్ లో ఉన్నటువంటి రౌడీషీటర్లను వారిని ముందుగానే హెచ్చరించి వారికి శాంతియుతంగా ఉండాలని అలాగే పార్టీ అధికారులు, లీడర్లు క్రమశిక్షణ పాటించాలని ఎన్నికల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులు ఇప్పటినుంచి వారిని ప్రణాళిక బద్దాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వారందరూ ఎన్నికల సమయాన సమయస్ఫూర్తిని పాటించి అధికారులకు సహాయం అందిస్తే ఎన్నికలు సజావుగా జరపవచ్చు అన్నారు.

# విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాల పరిశీలన

**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిక**





మండలంలోని గాజుల పెళ్లూరు ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తెలుగు, గణితము, ఇంగ్లీష్ ఫార్మటు అసెస్మెంట్ పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ఈ మూడు సబ్జెక్టులు పై అవగాహన ఉండాలని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలంటే ఈ మూడు సబ్జెక్టులపై చొరవ చూపాలని విద్యార్థులకు తెలిపారు. పలు రకాల ప్రశ్నలు వేసి విద్యార్థుల నుండి సమాధానాలను తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని వారి కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులు చొరవ తీసుకుని అన్ని సబ్జెక్టులపై రాయడం, చదవడంపై అవగాహన

# శోభయమానంగా మహాలక్ష్మి అమ్మవారి వార్షిక ఉత్సవాలు..

**అమ్మవారి తిరునాళ్ల వేడుకలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులు..**

**రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలి..**

**ఏపీ ఈఎంఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి..**

**పోటెత్తిన భక్తులు..**

**కోవూరు స్వర్ణ సాగరం ఆగస్టు 27 :**

కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి వార్షిక ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అత్యంత భారీగా, అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలను గ్రామస్తులు నిర్వహించడం సాంప్రదాయం. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఈపీఎంసీ) చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే





పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు

అమ్మవారికి, స్వామివారికి విశేష అలంకరణలు చేసి, ధూపదీప నైవేద్యాలతో పవిత్ర వాతావరణంలో పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం భక్తులకు భారీగా అన్నదానం చేపట్టారు. అమ్మవారిని దర్శించుకున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతూ.. నార్త్ రాజుపాలెం గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో విలసిల్లాలని, ఊరికి అభివృద్ధి ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సఫలీకృతం చేసేందుకు అమ్మవారి దివ్యాశీస్సులు నిరంతరం ఉండాలని తెలిపారు. పోలం రెడ్డి దినేష్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నదమ్ములు శ్రీధర్ రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, వెంకట్రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి, మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి , నాశం ప్రసాద్, దేవస్థాన భక్త బృంద కమిటీ, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాధిత నేత్రాలకు వెలుగుల నిధి.

## విస్తరిస్తున్న 'వీపీఆర్ నేత్ర' ఉచిత కంటి వైద్య సేవలు

**కోవూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 27:**



పేద ప్రజల కంటి సమస్యలను శాశ్వతంగా దూరం చేస్తూ వారి జీవితాల్లో కొత్త భరోసా నింపేందుకు వీపీఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో చేపట్టిన 'వీపీఆర్ నేత్ర' ఉచిత వైద్య సేవలు కోవూరు నియోజకవర్గంలో మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ఇప్పటికే కొడవలూరు, విడవలూరు, కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరాలను పూర్తి చేసుకున్న ఈ బృహత్తర కార్యక్రమం గురువారం నాటికి ఐదో మండలమైన బుచ్చిరెడ్డిపాళెం (అర్బన్, శాంతినగర్) లోకి ఘనంగా ప్రవేశించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నెల్లూరు లోక్‌సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు స్వయంగా పాల్గొని లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఉచిత కంటి పరీక్షలు మరియు కళ్లద్దాల పంపిణీ తీరుతెన్నులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను ఉదయగిరి సందర్శించిన సమయంలో దృష్టి లోపంతో బాధపడుతూ, ఆస్పత్రికి వెళ్లేందుకు కూడా దిక్కులేని ఒక వృద్ధుడి నిస్సహాయతను చూసి చలించిపోయానని, ఆ సంఘటనే తనలో 'వీపీఆర్ నేత్ర' ఆలోచనకు బీజం వేసిందని స్పష్టం చేశారు. మొదట వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో లభించిన ప్రజాస్పందనను దృష్టిలో ఉంచుకుని 2025 నవంబరు 3న ఉదయగిరిలో ప్రారంభించిన ఈ సేవలకు, కాలయాపన కాకుండా ఉండేందుకు రెండవ సంచార వైద్య బస్సును కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. అర్ధరాత్రి వరకూ అంకితభావంతో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సేవలను కొనియాడిన ఆయన, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 1,10,317 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం సాధారణ విషయమేమీ కాదని పేర్కొన్నారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, అమృతధార, వికాస్ వంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రజల చూపును పునరుద్ధరించే 'వీపీఆర్ నేత్ర' అన్నింటికంటే ఎంతో ప్రత్యేకమైనదిగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా రామతీర్థంలో ప్రారంభమైన రెండవ బస్సు ద్వారా కోవూరులో సేవలు ముమ్మరం చేశామని, ఇప్పటివరకూ నియోజకవర్గంలో 36,134 మందికి పరీక్షలు పూర్తి చేసి 24,817 మందికి (69 శాతం లబ్ధిదారులకు) ఉచితంగా కళ్లద్దాలు అందించి చూపు మెరుగుపరిచామని వివరించారు. మరోవైపు ఆత్మకూరు నియోజకవర్గంలోనూ ఉచిత సేవలు అందుతున్నాయని గుర్తుచేసిన ఆమె, పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేస్తున్న కోఆర్డినేటర్ శంకర్, డాక్టర్ కృష్ణప్రసాద్,సిబ్బందికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను, ప్రజల నుంచి వస్తున్న స్పందనను నేరుగా తెలుసుకునేందుకు గాను అంతకుముందు గురువారం సాయంత్రం ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం పొంగూరులో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మోర్ల సుప్రజ, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, చేనేత ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కెవి శేషయ్య, తెలుగుదేశం పార్టీ గ్రామీణ అధ్యక్షులు బెజవాడ జగదీష్, మల్లారెడ్డి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేషనల్ స్పేస్ డే పోటీలు నిర్వహించిన జెడ్పీ స్కూల్

**రేణిగుంట జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నేషనల్ స్పేస్ డే పోటీలు**



**రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 27**

స్పేస్ డే సందర్భంగా రేణిగుంట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పోటీ పరీక్ష నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. పోటీల్లో ప్రథమ స్థానంలో షేక్ సమీరా, ద్వితీయ స్థానంలో జి.రేవతి, తృతీయ స్థానంలో బి. తేజస్విని విజేతలుగా నిలిచారు. విజేతలకు అధ్యాపకులు గురప్ప షీల్డులు,సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గురప్ప మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనకు విక్రమ్ సారాభాయ్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ప్రారంభించిన అంతరిక్ష సాంకేతిక రంగం నేడు భారత్‌ను ప్రపంచంలో నాలుగో స్థానానికి తీసుకెళ్లిందని పేర్కొన్నారు. విద్యార్థులు అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి పెంచుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఓ.వెంకట రమణ, ఉపాధ్యాయినులు పద్మ,మోహన కుమారి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు



**మనుబోలు, స్వర్ణసాగరం:**

శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. ఆలయ అర్చకులు శశి కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన పోలంరెడ్డి జయరామిరెడ్డి, త్రిపుర దంపతులు వీరి కుమారులు కుమార్ రెడ్డి, కౌశిక్ గణేష్ రెడ్డి లు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# 164వ రేణిగుంట రైల్వే స్టేషన్ వార్షికోత్సవం

## ఘనంగా నిర్వహించిన రైల్వే పెన్షనర్లు

**రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 27**



రేణిగుంట రైల్వే స్టేషన్ ఆవరణంలో రైల్వే మహోత్సవ కార్యక్రమం లో భాగంగా రేణిగుంట 164వ పుట్టిన రోజు ఘనంగా నిర్వహించారు. గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె సత్యనారాయణ, డి.వో.యం. పూర్ణచందరావు, సీనియర్ సి.డి.ఓ ప్రణయ్, చీఫ్ వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ చెంచు రెడ్డి, స్టేషన్ మేనేజర్ ఎం శ్రీనివాసులు, అన్ని డిపార్ట్మెంట్ల సూపర్వైజర్లు సిబ్బంది సమిష్టిగా కృషిచేసి రేణిగుంట రైల్వే స్టేషన్ 164వ జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్పి.ఎఫ్ సిబ్బంది, కమర్షియల్ సిబ్బంది, ఎలక్ట్రికల్ టెలికామ్ సిబ్బంది అందరూ కలిసి సమిష్టిగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రేణిగుంట లో ఉన్న పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను ఆహ్లాదపరిచారు. ఈ కార్యక్రమంలో అధికారులు పెన్షనర్ అసోసియేషన్ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. 164 ఏళ్ల చరిత్ర కలిగిన రైల్వేలోని పాత కొత్త రైల్వే చిత్రాలు అన్ని ఫ్లెక్సీలు ద్వారా ప్రదర్శన ఏర్పాటు చేశారు. డి.ఆర్.ఎంకి ఆర్ పి ఎఫ్ సిబ్బంది కవాతుతో స్వాగతం పలికారు. ఆయన మొట్టమొదట జన్మదిన బెలూన్ ను గాలిలోకి విడుదల చేశారు. రేణిగుంట రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ సెక్రెటరీ జి జయం కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు డి.ఆర్.ఎం కి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ పెన్షనర్లు ఎం ఆంజనేయులు రిటైర్డ్ స్టేషన్ మాస్టర్, పి శ్రీపతి రిటైర్డ్ మెయిల్ గార్డు, సి గురుమూర్తి రిటైర్డ్ ప్యాసింజర్ గార్డు, ఎస్ కే అల్లాబక్షు, రిటైర్డ్ షంటిక్ మాస్టరు, పి కృష్ణమ నాయుడు రిటైర్డ్ లోకో పైలట్ గార్లను డి.ఆర్.ఎమ్ సన్మానించి మెమొంటోళ్లు అందజేసి వారికి పళ్ళ బొకెలను అందజేసి ప్రసంగిస్తూ రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు సూపర్వైజర్లకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు కూడా తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థినిలకు మేమంటోలు ఇచ్చి సత్కరించారు. వందేమాతరం గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జనగణ గీతముతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ అసోసియేషన్ చైర్మన్ ఎస్ హాసన్ సాహెబ్, ఆర్ నగేష్, బి రాజేంద్రన్, ఎం అప్పా రెడ్డి, ఆర్ఎస్ జ్ఞాన శేఖర్, పి వెంకటేశ్వర్లు, ఆఫీస్ బ్యారర్లు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# డిసెంబరులో లెగసీ



డిసెంబరులో విశ్వక్ సేన్ 'లెగసీ' థియేటర్స్‌కి రానుంది. విశ్వక్ సేన్ హీరోగా సాయి కిరణ్ దైదా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'లెగసీ'. ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్న్?తన్నారు. యశ్వంత్ దగ్గుమాటి, సాయికిరణ్ రెడ్డి దైదా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కొత్త షెడ్యూల్ మదనపల్లె పరిసర ప్రాంతాల్లో గురువారం ప్రారంభమైంది. విశ్వక్ సేన్ పాల్గొనగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. "మదనపల్లె, పరిసర ప్రాంతాల్లో నెల రోజుల షెడ్యూల్ ప్లాన్ చేశాం. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. అధికారం, కుటుంబం, ప్రేమ, ద్రోహం అంశాలతో సాగే ఈ కథలో ఒక వారసుడు ప్రమాదకరమైన ప్రపంచంలోకి అడుగుపెడతాడు. అతను తన తండ్రి గతానికి సంబంధించి దాగి ఉన్న నిజాలను ఎదుర్కొంటూ, శక్తివంతమైన ప్రత్యర్థులతో పోరాడుతూ తనపై పడిన వారసత్వపు భారాన్ని మోసే పరిస్థితిని ఎలా ఎదుర్కొన్నాడు? అన్నదే ఈ సినిమా కథనం" అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: గోవింద్ వసంత.

# దసరా కానుకగా 'రణబాలి'

1854–1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పీరియాడిక్ పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. వివాహానంతరం అగ్ర కథానాయకుడు దేవరకొండ విజయ్, రష్మిక మందన్న కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం విడుదల తేదీని గురువారం మేకర్స్ ప్రకటించారు. విజయదశమి కానుకగా అక్టోబర్ 16న 'రణబాలి' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో విజయ్ దేవరకొండ చేతిలో కత్తితో ఫెరోషియస్‌గా కనిపిస్తున్నారు. ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి రచన: ప్రమోద్ తమ్మినేని, కెమెరా: నీరవ్ షా, జిష్ణు భట్టాచర్జీ, సంగీతం: అజయ్–అతుల్, సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిల్మ్స్.





# ఫోర్బ్స్ కవర్‌పై అల్లు అర్జున్..

## అరుదైన ఘనత దక్కించుకున్న టాలీవుడ్ యువ హీరో

## వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100మందిలో బన్నీ

'పుష్ప' ఫ్రాంఛైజీతో దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ మరో అరుదైన ఘనతను సాధించారు. భారతదేశంలో వివిధరంగాల్లో ప్రభావం చూపిన 100మంది సెలబ్రిటీలతో రూపొందించిన ఫోర్బ్స్ ఇండియా 'షో స్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్‌పేజీపై ఆయన చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ 'సినిమా విజయానికి కథే ప్రధానం. ఏ భాషా చిత్రానికైనా అదే సూత్రం వర్తిస్తుంది. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తారు. ఆర్టిస్టుల స్టార్‌డమ్, ఇమేజ్ కంటే కథలో కొత్తదనం సినిమా విజయాన్ని నిర్ణయిస్తుంది' అని అల్లు అర్జున్ అభిప్రాయపడ్డారు. ఫోర్బ్స్ ఇండియా ప్రతీ ఏటా విడుదల చేసే ఈ జాబితాలో ఈసారి అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్‌బచ్చన్, మోహన్‌లాల్, రజనీకాంత్, రామ్‌చరణ్, షారుఖ్‌ఖాన్, అమీర్‌ఖాన్, అక్షయ్‌కుమార్, ఏఆర్ రెహమాన్, దుల్కర్ సల్మాన్, రణ్‌వీర్‌సింగ్, రిషబ్‌శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనారనౌత్ తదితరులు ఉన్నారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ 'రాకా' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఇమేజ్ ను పక్కనబెడితే కనక వర్షమే!

ఒకప్పుడు సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాలంటే భారీ బడ్జెట్లు, వందల కోట్ల వ్యయంతో కూడిన విజువల్ ఎఫెక్ట్స్, స్టార్ హీరోల ఇమేజ్ మాత్రమే సరిపోతాయని భావించేవారు. కానీ కాలం మారుతున్న కొద్దీ ప్రేక్షకుల అభిరు చి కూడా మారుతోంది. ప్రస్తుతం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడానికి భారీ హంగులు మాత్రమే సరిపోవని, తెరపై కనిపించే కథలో బలం ఉండాలని చిత్ర పరిశ్రమ స్పష్టంగా గ్రహిస్తోంది. ఈ కొత్త ట్రెండ్‌కు నిదర్శనంగా ఇటీవలి కాలంలో వచ్చిన అనేక సినిమాలు నిలుస్తున్నాయి. స్టార్ ఇమేజ్‌ను నమ్ముకోకుండా విభిన్నమైన కథాంశాలతో వస్తోన్న చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద భారీ ఆదరణ లభిస్తోంది.



సమంత ప్రధాన పాత్రలో రిలీజ్ అయిన -మా ఇంటి



బంగారం–, అఖిల్ అక్కినేని నటించి –లెనిన్–, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన –కొరియన్ కనకరాజు–, మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం –ఇరుముడి– వంటి ప్రాజెక్టులు కొత్త కోణానికి అద్దం పడుతున్నాయి. ఈ చిత్రాలన్నీ సాధారణ ఇమేజ్ హంగులకు దూరంగా పూర్తిగా కంటెంట్ ... పాత్రల చుట్టూ తిరిగే కథాంశాలతో రూపుదిద్దుకున్నాయి. స్టార్ హీరోల ఇమేజ్, భారీ మార్కెట్ సమీకరణాలను పక్కన పెట్టి దర్శకుని విజన్‌ను నమ్మి చేసిన చిత్రాలివి. ప్రేక్షకులు కూడా రొటీన్ కమర్షియల్ ఫార్ములాను పక్కన పెట్టి కొత్తదనం ఉన్న కథలను ఎప్పుడూ ఆదరిస్తారని ఈ చిత్రాల ఫలితాలో మరోసారి నిరూపితమవుతోంది.ఇతర భాషల ప్రేక్షకులు సైతం బలమైన కంటెంట్ ఉన్న తెలుగు చిత్రాలకు బ్రహ్మరథం పడుతున్నారని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. భాషా భేదాలతో సంబంధం లేకుండా ఎమోషనల్ కనెక్ట్ ఉన్న సినిమాలను గ్లోబల్ ఆడియన్స్ రిసీవ్ చేసుకుంటున్న తీరు అద్భుతంగా ఉంది. దీంతో నిర్మాతలు కూడా భారీ బడ్జెట్ రిస్కుల కంటే కంటెంట్ బేస్డ్ సినిమాల వైపు మొగ్గు చూపడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇది తెలుగు పరిశ్రమ పరిధిని మరింత విస్తృతం చేస్తోంది.నటీనటులు కూడా రెగ్యులర్ ఇమేజ్ ట్రాప్ నుంచి బయటపడి విలక్షణమైన పాత్రలు చేయడానికి ఈ ట్రెండ్ ఎంతగానో దోహదపడుతోంది. ప్రయోగాత్మక చిత్రాలు సైతం కమర్షియల్‌గా మంచి విజయాలను నమోదు చేయొచ్చ ని నిరూపితమవుతుండటంతో దర్శక నిర్మాతల్లో కొత్త ఉత్సాహం వెల్లువెత్తుతోంది. భవిష్యత్ లో కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాల హవా మరింత ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తానికి ఇమేజ్ కంటే కంటెంటే రాజు అనే నిజాన్ని టాలీవుడ్ మరోసారి బలంగా చాటి చెబుతోంది.భారీ బడ్జెట్ల ప్రయోగాలు విఫలమైన చోట బలమైన కథాంశాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఈ సరికొత్త ధోరణి ఇండియన్ సినిమా స్థాయిని మరింత పెంచి భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలు రావడానికి బాటలు వేస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు.



మృణాల్ ఠాకూర్ ఆకర్షణీయమైన ఎరుపు రంగు క్రాప్ టాప్ మరియు గులాబీ రంగు స్కర్ట్‌లో

Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh.
Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367